J/NELLORE/003/21-23 R.N.I.No.25359/74 పేజీలు : 14




THE BEST TELUGU WEEKLY OF NELLOREANS

# లాయర్

సంపుటి : 40 సంచిక : 34 22.1.2021, శుక్రవారం వెల : రూ. 5 /- వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంపాదకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

## ఆంధ్రాలో హద్దుమీరుతున్న
# పత్రికల రాతలు రాజకీయ నేతలు

"శాసనసభలో 151 మంది బలంతో అమెరికాను తలపించే సైనిక శక్తిని సమకూర్చుకున్న జగన్‌రెడ్డిపై ఎవ్వరైనా గెరిల్లా తరహా యుద్ధం మాత్రమే చేయాలి. నేరుగా తలపడ్డానికి ప్రతిపక్షాలకు ఉన్న బలం సరిపోదు."

- ఆంధ్రజ్యోతిలో రాధాకృష్ణ

ఆంధ్రాలో ఇప్పుడు కొత్త ఒరవడి కొనసాగుతోంది. కులతత్వ పత్రికలు ఒక వైపు తమ ఇష్టాను సారం ప్రభుత్వంపై బురద జల్లుతూ చౌకబారు రాతలతో దుమ్మెత్తి పోస్తుంటే... మరోవైపు సంయమనం కోల్పోయిన నేతలు తాము మంత్రు లమన్న సంగతి కూడా మర్చిపోయి బూతు పురాణాలను వల్లిస్తూ.. వీధిరౌడీలలాగా ప్రవర్తిస్తున్నారు. ఒకవైపు మీడియా చేస్తున్న ఏకపక్ష ప్రచారాన్ని ప్రజలు అసహ్యించు కుంటున్నా మరోవైపు నేతల మాట లకు చెవులు మూసుకుంటున్నారు.

(మిగతా 10వ పేజీలో)

"ఉమా.. నీ ఇంటికొస్తా.. నీ నట్టింటికొస్తా.. నీకు బడిత పూజ చేస్తా. మా నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గురించి మాట్లాడితే నిన్ను కొడతా. ఒరే చంద్రబాబూ, నీది పంది జన్మ, నీకు బుద్ధుందా, నువ్వు మనిషివేనా...?"

- మంత్రి కొడాలి నాని.

## త్వరలో విశాఖకు రాజధాని



ఎట్టకేలకు జగన్మోహన్ రెడ్డి చెప్పిన 3 రాజధానుల ఏర్పాటు ప్రక్రియ వేగం పుంజుకున్నట్లు కనపడు తోంది. అతి త్వరలో విశాఖ పట్టణంలో ఎగ్జిక్యూటివ్ క్యాపి టల్ ఏర్పాటు చేస్తామన్న

(మిగతా 14వ పేజీలో)

## హోంమంత్రితో ముఖ్యమంత్రి



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జనవరి 19వ తేదీ మంగళవారం నాడు ఢిల్లీకి వెళ్లారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాని కలుసుకుని 16 అంశాలకు సంబంధించి విజ్ఞప్తులతో కూడిన లేఖను ఆయనకు అందజేశారు.


శ్రద్ధాంజలి



జననం : 1937 మరణం : 2021

'పంచభక్ష్య పరమాన్నాలను'
నెల్లూరీయులకు రుచిగా, శుచిగా అందించిన నలభీముడు
'శబరిమల అయ్యప్పస్వామి'కి
నెల్లూరులో ప్రాచుర్యాన్ని కల్పించిన అయ్యప్ప భక్తుడు
'మాతా అన్నపూర్ణ వృద్ధాశ్రమం' స్థాపించి
పండుటాకులకు నిండుమనస్సుతో సేవలందించిన సేవాతత్పరుడు
'ఎదిగేకొద్ది ఒదగాలి' అన్నట్లుగా
అజాతశత్రువు అనిపించుకున్న స్నేహబాంధవుడు
మురళీకృష్ణ 70 హోటల్స్ వ్యవస్థాపకులు
శ్రీ గ్రోసు గోపాలయ్య గారి
మృతికి చింతిస్తూ... వారి ఆత్మకు
శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం.

కె.వి.రత్నం
ఫౌండర్ చైర్మన్
రత్నం విద్యా సంస్థలు
నెల్లూరు.

# ప్రగతి పండుగ తెచ్చిన..
# మన సతీష్‌రెడ్డి


నెల్లూరుకు ఈసారి సంక్రాంతి పండుగల సంబరంతో పాటు మన సతీష్‌రెడ్డి వచ్చిన సంతోషం కూడా జతపడింది. పెద్దపండుగ కోసమని సొంతజిల్లా అయిన నెల్లూరుజిల్లాకు వచ్చిన భారత రక్షణ పరిశోధన సంస్థ(డిఆర్‌డిఓ) ఛైర్మెన్, మన నెల్లూరీయుడు గుండ్రా సతీష్‌రెడ్డి తన పుట్టినూరైన మహిమలూరుతో పాటు జిల్లాలోని పలు గ్రామాల్లో ఎంతో ఉత్సాహంగా పర్యటించడమే కాక, 'జననీ జన్మభూమిశ్చ'.. అన్నట్లుగా సతీష్‌రెడ్డి తాను పుట్టిన గడ్డ అయిన నెల్లూరుసీమ అభివృద్ధికి చొరవ చూపుతూ పలు అభివృద్ధి పనులకు తనవంతు ఉత్సాహ ప్రోత్సాహాలనివ్వడంతో ప్రజలు సంతోషిస్తున్నారు. దీంతో సతీష్‌రెడ్డి రాకతో జిల్లాకు పెద్దపండుగతో పాటు మరో ప్రగతి పండుగ సందడి కూడా వచ్చినట్లయిందని అందరూ ఆనందపడ్డారు.

సంక్రాంతి పండుగ రోజుల్లో తన సొంతూరిలో ఆనందంగా గడపడానికి వచ్చిన డిఆర్‌డిఓ ఛైర్మెన్ మన సతీష్‌రెడ్డి ఈసారి సంక్రాంతిని ప్రగతి పండుగగా చేయడానికి సంకల్పించారు. పలు ప్రాంతాల్లో పర్యటించి జిల్లాలో అభివృద్ధి పనులకు తనవంతు సహకారం అందిస్తూ అందరి మనసులను ఆకట్టుకున్నారు.

ఈనెల 16న సతీష్‌రెడ్డి తన సొంత నియోజకవర్గమైన ఆత్మకూరులో మంత్రి మేకపాటి గౌతంరెడ్డి, జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు, జేసీ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, ఆర్డీఓ సువర్ణమ్మ, విజయ డెయిరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులతో కలిసి పర్యటించారు. ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్న కోవిడ్-19 వ్యాక్సినేషన్ తొలివిడత కార్యక్రమాన్ని పరిశీలించారు. వైద్యులతోను, టీకా వేసుకున్న వారితోనూ మాట్లాడారు. ఈ వ్యాక్సినేషన్‌పై ఎవరికీ అనుమానాలు ఉండాల్సిన అవసరం లేదని, వివిధ దశల్లో పరిశీలించిన తర్వాతనే ప్రభుత్వం వ్యాక్సినేషన్‌కి అనుమతి ఇచ్చిందని సతీష్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆ తర్వాత తన పుట్టినూరైన మహిమలూరులో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుని అందరిలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా మంత్రి మేకపాటి మాట్లాడుతూ సతీష్‌రెడ్డి మహిమలూరులో జన్మించి దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి చెందారని, పుట్టిన గడ్డ పేరు నిలిపారని కొనియాడారు.

## మైపాడు రోడ్డు అభివృద్ధికి.. నా వంతు కృషిచేస్తా!

- బిజెపి నాయకుల విజ్ఞప్తికి స్పందించిన సతీష్‌రెడ్డి
- లేబూరులో గ్రామస్తుల ఆనందం



దేశ రక్షణరంగంలో ఎంతో ఉన్నతమైన డిఆర్‌డిఓ సంస్థకు ఛైర్మెన్‌గా ఉన్నప్పటికీ సతీష్‌రెడ్డి ఇందుకూరుపేట మండలంలోని లేబూరు గ్రామస్తులకు మాత్రం ఒక మంచి విద్యార్థిగా, చదువులతల్లి ముద్దుబిడ్డగానే బాగా తెలుసు. అందుకే ఆయన లేబూరు వచ్చారనగానే గ్రామస్తులు పెద్దసంఖ్యలో ఆయన్ను చూడడానికి వచ్చారు.

ఇందుకూరుపేట మండలంలోని లేబూరు గ్రామానికి వెళ్ళి జయభారత్ ఆసుపత్రి వారు ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. లేబూరులోని ఆదెమ్మసత్రం ఉన్నత పాఠశాలలో తాను చదువుకున్న రోజులను ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి గుర్తుచేసుకుని ఎంతో ఆనందించారు. లేబూరు తన సొంతూరు లాంటిదని, ఇది తన పెద్దమ్మ ఉన్న ఊరు కావడంతో చిన్నతనంలో ఇక్కడ గడిపానని, ఈ ప్రాంతమంతా తనకు బాగా తెలిసిందే నన్నారు. ఏడాదికి పైగానే తానిక్కడ చదువుకున్నానని చెప్పారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. గిరిజనులకు జయభారత్ ఆసుపత్రి వారు ఉచిత వైద్యం అందించే కార్డులను అందజేశారు. సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ఇచ్చారు.

### గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి :

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డి అధ్యక్షతన లేబూరులో జరిగిన ఈ కార్యక్రమంలో సతీష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి అని, గ్రామాల్లో ఇంకా అనేక మౌలిక సదుపాయాల కల్పనకు అందరూ కృషిచేయాలన్నారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డి మాట్లాడుతూ మైపాడు-నెల్లూరు రోడ్డును అభివృద్ధి చేస్తే ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుందని, ఈ రోడ్డు అభివృద్ధి విషయం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని సతీష్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అందుకు సతీష్‌రెడ్డి స్పందిస్తూ కేంద్రప్రభుత్వంతో సంప్రదించి ఈ రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తాననడంతో అందరూ సంతోషించారు. ఆ తర్వాత లేబూరు గ్రామస్తులంతా సతీష్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఉపరాష్ట్రపతి పిఎ జివి సురేష్‌బాబు, బిజెపి సీనియర్ నాయకుడు దువ్వూరు రాధాకృష్ణారెడ్డి, ఆపిల్ సంస్థ సీనియర్ మేనేజర్ మెట్టా ప్రభాకర్‌రెడ్డి, సింహపురి ఆసుపత్రి మాజీ అధినేత రవీంద్రరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రహంతుల్లా, జయభారత్ వైద్యులు డాక్టర్ కిషోర్, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ ప్రతిభ, స్థానిక ప్రముఖులు కలిచేటి నరేంద్రరెడ్డి, తూపిలి రవికృష్ణ, చిల్లకూరు శ్యాంసుందరరెడ్డి, తిక్కవరపు మల్లికార్జున్‌రెడ్డి, వరిగొండ సురేష్, కృష్ణమనాయుడు పాల్గొన్నారు. తననెంతో ఆదరించిన గ్రామస్తులందరికీ సతీష్‌రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.

## కొడవలూరు మండలంలో
## అల్యూమినియం కంపెనీ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ



జిల్లాలోని కొడవలూరు మండలం పారిశ్రామిక హబ్‌గా మారనున్న నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని సతీష్‌రెడ్డి సందర్శించారు. చంద్రశేఖరపురం వద్ద ఏపిఐఐసి ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వం సారథ్యంలో ఏర్పాటవుతున్న ఈ పారిశ్రామికవాడలో సుమారు 196 ఎకరాల్లో మిధాని(మిశ్ర ధాతు నిగం లిమిటెడ్) అల్యూమినియం అల్లోయ్స్ అనే సంస్థని ప్రభుత్వం ఏర్పాటు చేయనుండడంతో ఆ కంపెనీకి అవసరమైన వసతుల కల్పన త్వరితగతిన జరిగేందుకు సతీష్‌రెడ్డి చొరవ తీసుకున్నారు. రాష్ట్ర పరిశ్రమల మంత్రి మేకపాటి గౌతంరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఈనెల 16న ఆయన మిధాని గ్రూప్ కంపెనీ సభ్యులతో జరిగిన సమావేశంలో పాల్గొని అల్యూమినియం కంపెనీ ఏర్పాటుకు ఎలాంటి అవరోధాలు లేకుండా మార్చి నెలలోగా సమస్యలన్నిటినీ పరిష్కరించాలని కోరారు. మంత్రి మేకపాటితో పాటు జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎన్‌డిసిఎంఎస్ ఛైర్మెన్ వీరి చలపతి, ఆర్డీఓ హుస్సేన్‌బాషా తదితరులతో కలిసి ఈ పనుల విషయం చర్చించి వాటి పురోగతికి సతీష్‌రెడ్డి కృషిచేయడం అందరికీ సంతోషం కలిగించింది.

## విద్యార్థులకు...
## విపిఆర్ ఫౌండేషన్ వితరణ

### విద్యాసామగ్రి అందజేసిన సిఇఓ ప్రొ.వి.నారాయణరెడ్డి



నెల్లూరు సమీపంలోని కనుపర్తిపాడు వద్ద ఉన్న విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని విపిఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేసి వారి చదువులకు బాసటగా తనవంతు చేయూతనందించింది విపిఆర్ ఫౌండేషన్. రాజ్యసభ సభ్యుడు, విపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి..టిటిడి పాలకమండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిల సూచనలతో ఈనెల 19న ఆ పాఠశాలలో చదువుకుంటున్న 6వ తరగతి విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, యూనిఫామ్‌లు, షూస్ వగైరాలను ఉచితంగా పంపిణీ చేశారు. విపిఆర్ ఫౌండేషన్ సిఇఓ ప్రొ.వి.నారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విటి శ్రీనివాసుల చేతుల మీదుగా వాటిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సిఇఓ ప్రొ.నారాయణరెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రముఖ వదాన్యులైన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు పేద విద్యార్థులు బాగా చదువుకుని ఉత్తమ ప్రతిభా పాటవాలతో సమాజంలో ఉన్నత స్థాయిలో రాణించాలనే సదాశయంతో ఈ పాఠశాలను ఏర్పాటుచేశారని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధిస్తూ వారి ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. విద్యార్థులు పాఠశాల లోపల, వెలుపలా ఎలాంటి నియమాలు పాటించాలో, ఎలా క్రమశిక్షణతో మెలగాలో... కోవిడ్ బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రిన్సిపాల్ వారికి వివరించారు.




స్మృత్యంజలి

మా గురువు గారు, మాకు మార్గదర్శకులు

MK వ్యవస్థాపకులు

శ్రీ గ్రోను గోపాలయ్య గారి

ఆకస్మిక మరణానికి చింతిస్తూ...

వారి పవిత్ర ఆత్మశాంతికై ప్రార్థిస్తూ...

పప్పుల రవిప్రసాద్

(శ్రీకాకుళం రవి), రెస్టారెంట్ మేనేజర్

సిహెచ్. బ్రహ్మయ్య, అకౌంటెంట్

అమర్‌నాథ్, పి.పాపినాయుడు

బంగారుబాబు, సుబోధ్

ఫయాజ్, సంతోష్

సర్దార్, కనకమహాలక్ష్మి

మురళీకృష్ణ పిక్‌నిక్ ఐస్‌క్రీమ్స్

మురళీకృష్ణ 70 కాంప్లెక్స్, మద్రాసు బస్టాండ్ దగ్గర, నెల్లూరు.

## • అమెరికాకు కొత్త శకం వచ్చింది.. నవోదయం వెల్లివిరిసింది

# అగ్రరాజ్యానికి అధ్యక్షునిగా..జో బైడెన్

### తొలి మహిళా ఉపాధ్యక్షురాలిగా.. కమలా హారిస్



అమెరికాకు కొత్త శకం వచ్చింది. బైడెన్ రాకతో దేశానికి నవోదయం వచ్చినట్లైంది. దేశానికి నూతన రథసారథి రావడంతో అగ్రరాజ్యం అమెరికాలో ఇప్పుడు నూతనోత్సాహం పెల్లుబుకుతోంది. అమెరికా కొత్త అధ్యక్షునిగా జోబైడెన్‌ను అమెరికన్ ప్రజలు ఆనంద సందోహాల మధ్య స్వాగతించారు. డెమొక్రటిక్ పార్టీకి చెందిన జో బైడెన్ భారత కాలమానం ప్రకారం ఈనెల 20వతేది రాత్రి 10.30 గంటలకు అమెరికా 46వ అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేశారు.

(మిగతా 12వ పేజీలో)

"ఇది ప్రజాస్వామ్యం విజయం సాధించిన రోజు. దేశ పునరుజ్జీవానికి అంకితమైన రోజు. అధ్యక్షుడిగా ప్రజాస్వామ్యాన్ని, అమెరికాను పరిరక్షిస్తా. నేను అందరివాడిని. అందరితో కలసి నడుస్తా.. అమెరికాను అగ్రగామిగా ముందుకు నడిపిస్తా. మనమంతా కలసి కొత్త చరిత్ర లిఖిద్దాం. సరికొత్త వెలుగులు విరజిమ్మేలా మర్యాద, హుందాతనం, ప్రేమ, స్వాంతన, మంచితనం, గొప్పదనంతో కూడిన చరిత్ర రాద్దాం. నన్ను విశ్వసించండి.

కరోనా మహమ్మారి దేశాన్ని కమ్మేసింది. రెండో ప్రపంచయుద్ధం కంటే ఎక్కువమందిని పొట్టనబెట్టుకుంది. అందుచేత చేయాల్సింది చాలా ఉంది. ఆ మహమ్మారిని ఎదుర్కొనేందుకు అందరూ కలసిరావాలి. దాంతోపాటు అన్ని రకాల సంక్షోభాల నుంచి అమెరికా సత్వరం బయటపడాలి. అతివాదం, శ్వేతజాత్యహంకారం, ఉగ్రవాదం, హింస వీటన్నిటికీ ఈ దేశంలో తావులేదు. అమెరికా 'యునైటెడ్ అమెరికా'గా.. ఐక్యంగా ఉండాలి. అందుకు ప్రజలంతా ఏకంకావాలి"....

**- జో బైడెన్ తొలిపలుకులు.**



## రామయ్య గుడికి కృష్ణయ్య కోటి విరాళం

అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న రామ మందిర నిర్మాణానికి జీవికే సంస్థల ఛైర్మెన్ జి.వి.కృష్ణారెడ్డి కోటి రూపాయల విరాళాన్ని ఇచ్చారు. జనవరి 18వతేది హైద్రాబాదులోని తమ కార్పొరేట్ కార్యాలయంలో తన కుమారుడు సంజయ్‌రెడ్డితో కలసి, భారతీయ జనతా పార్టీ నాయకురాలు డి.కె అరుణ, తెలంగాణ ప్రాంత ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్ దేవేంద్రలకు ఆయన ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో అందజేసి తమ భక్తిని, వితరణ గుణాన్ని చాటుకున్నారు.

# కోర్టులోనే 'పంచాయతీ'

- నిమ్మగడ్డ ప్రతిపాదనని సమర్ధిస్తూ ఎన్నికలు జరపమన్న హైకోర్టు
- సుప్రీంని ఆశ్రయించిన ప్రభుత్వం

ఫిబ్రవరిలో ఎన్నికలు జరిపే తీరాలన్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ మంకుపట్టు, ఎట్టి పరిస్థితుల్లో ఆయన పదవిలో ఉన్నంత కాలం అది సాధ్యం కానీయకూడదన్న రాష్ట్ర ప్రభుత్వం మొండితనం మధ్య పంచాయతీ ఎన్నికలు ఊగిసలాడుతున్నాయి. అటు తిరిగి ఇటు తిరిగి విషయం మళ్ళీ కోర్టు మెట్లెక్కింది. నిమ్మగడ్డ ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్‌ని హైకోర్టు సింగల్ బెంచ్ రద్దుచేస్తే మళ్ళీ చీఫ్ జస్టిస్‌తో కూడిన డివిజన్ బెంచికి నిమ్మగడ్డ అప్పీల్ చేసిన విషయం తెలిసిందే.

అయితే నిమ్మగడ్డ ప్రతిపాదననే సమర్ధిస్తూ జనవరి 21 గురువారం నాడు ధర్మాసనం తీర్పుచెప్పింది. నిమ్మగడ్డ ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్‌ని రద్దు చేస్తూ సింగల్ బెంచి ఇచ్చిన తీర్పును హైకోర్టు రద్దు చేసింది. ఎన్నికల కమిషన్ అభీష్టం మేరకు ఫిబ్రవరిలో ఎన్నికలు పెట్టాలని ఆదేశించింది. ఈ వివాదంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కూడా నలిగిపోతున్నారు.


ప్రభుత్వ అభీష్టానికి వ్యతిరేకంగా ఎన్నికలలో పాల్గొనడం ఉద్యోగ సంఘాలకు కూడా ఇష్టంలేదు. కరోనా ఇంకా పూర్తిగా అంతరించిపోలేదని, ఇలాంటి తరుణంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎన్నికల విధులకు హాజరు కాలేమంటున్నాయి ఉద్యోగ సంఘాలు. ఈమేరకు తాము రాష్ట్ర గవర్నర్‌కి విన్నవించుకుంటామని ఒక వైపు చెప్తూనే మరో వైపు తమ పక్షాన కూడా ప్రభుత్వమే సుప్రీం కోర్టుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశాయి. ప్రభుత్వం కూడా హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేయడానికి సిద్ధమయ్యింది. నిమ్మగడ్డ ముందుగా ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ఫిబ్రవరి 5, 9, 13, 17 తేదీలలో ఎన్నికలు జరగాలి. ఈ నెల 23వతేదీ నుండి ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుంది. ఇప్పుడు ప్రభుత్వం సుప్రీంను ఆశ్రయించడంతో మళ్ళీ ఎన్నికల పంచాయతీ కోర్టుకు వెళ్ళింది. వేచి చూడాలి అక్కడ ఏం నిర్ణయం వస్తుందో...!



## జిల్లా ఎస్పీకి ప్రతిష్టాత్మక సేవా పతకం

### డిజిపి చేతులమీదుగా అందుకున్న భాస్కర్ భూషణ్

జిల్లా ఎస్పీ భాస్కర్‌భూషణ్‌కు ఎంతో ప్రతిష్టాత్మకమైన ఆంత్రిక్ సురక్ష సేవా పతకం-2020 లభించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆయనకు ఈ గొప్ప గుర్తింపు లభించడం ఎంతైనా విశేషం. మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల్లో ప్రతిభా వంతంగా పనిచేసిన వారిని ప్రతి ఏటా కేంద్ర హోంశాఖ ఈ సేవా పతకానికి ఎంపిక చేస్తుంది. అలాంటి విశిష్టమైన మెడల్‌కు ఈ ఏడాది రాష్ట్రం నుంచి ఎంపికైన అయిదుగురు ఐపిఎస్ అధికారుల్లో జిల్లా ఎస్పీ భాస్కర్‌భూషణ్ ఒకరు. ఈనెల 19న ఆయన డిజిపి గౌతం సవాంగ్ చేతుల మీదుగా ఈ సేవా పతకం అందుకున్నారు. 2009 బ్యాచ్‌కి చెందిన భాస్కర్‌భూషణ్ గతంలో పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీగా, అంతకు ముందు కొత్తగూడెం, బెల్లంపల్లిల్లో ఏఎస్పీగా పనిచేశారు.

## 'ప్రభా'తం

# రహదారి 'భద్రత' ఏదీ?

మనదేశంలో నానాటికీ రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతూనే ఉన్నాయి. ఏటా సుమారు లక్షా 50వేల మంది దాకా ఈ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. ఈ ప్రమాదాలను నివారించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరింతగా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ప్రమాదాలు జరిగాక బాధపడడం కంటే ప్రమాదాలు జరగకుండా చూడడమే ముఖ్యం. ఈ ప్రమాదాలను ఎంతగా తగ్గించగలిగితే.. అంతగా ప్రజల్ని కాపాడినట్లవుతుంది. అంతేకాదు, ప్రమాదాల వల్ల కలిగే అపార నష్టాలను కూడా తగ్గించినట్లవుతుంది. ప్రభుత్వాలు ఆ దిశగా ముందుకు కదలాలి.

ఇంటి నుంచి బయటకు వెళ్తే తిరిగి ఇల్లు చేరేదాకా గ్యారంటీ లేని కాలమిది. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో చెప్పలేం. నడుచుకుంటూ వెళ్లినా, వాహనాల్లో వెళ్ళినా.. భూమ్మీద నూకలుంటేనే తిరిగి క్షేమంగా ఇంటికి రావడం..లేదంటే లేదన్నట్లుంది పరిస్థితి. రోడ్ల మీదకి సర్రుమంటూ వేగంగా దూసుకొచ్చే వాహనాలను తప్పించుకుని మన వాహనం క్షేమంగా గమ్యస్థానం చేరుతుందో లేదో..ఎవరు చెప్పగలరు?.. కొన్నిచోట్ల వేగం కావచ్చు, మరికొన్ని చోట్ల నిర్లక్ష్యం కావచ్చు, ఇంకొన్ని చోట్ల రోడ్లు అస్తవ్యస్తంగా ఉండడం కావచ్చు.. ఇలా ప్రమాదాలకు రకరకాల కారణాలుండవచ్చు గాక, పొరపాటో గ్రహపాటో కారణమేదైనా కావచ్చు గాక.. ప్రమాదం బారినపడే వారి బాధలు మాత్రం అన్నిన్ని కావు. దేశంలో నిత్యం జరుగుతున్న ఈ ప్రమాదాలకు ఎంతమంది ప్రాణాలు కోల్పోతున్నారో, ఎంతమంది ఎన్నిరకాలుగా గాయాల పాలవుతున్నారో.. తద్వారా ఈ ప్రమాదాల్లో కన్నవారిని, కన్నబిడ్డలను, అయిన వారిని కోల్పోయి ఎన్ని లక్షల కుటుంబాలు అల్లాడిపోతున్నాయో తలచుకుంటేనే భయమేస్తుంది. ప్రతి ఏటా రోడ్డు భద్రతా మాసోత్సవాలను మనం ఘనంగా జరుపుకుంటున్నామనే కానీ నిజంగా రోడ్డు మీద భద్రత ఉందా అనేది ప్రశ్నార్థకమే! అనేక రహదారుల పరిస్థితి ఏమీ బాగుండడం లేదని, ప్రమాదాలు జరగకుండా రోడ్లు రక్తసిక్తం కాకుండా ఉండే రోజంటూ ఉండడం లేదని నిపుణుల గణాంకాలు స్పష్టం చేస్తూనే ఉన్నాయి. గతకాలంతో పోల్చుకుంటే రోడ్లు మరింత అందంగా, అధునాతనంగా రూపుదిద్దుకుంటున్నా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదనేదే అందరి ఆవేదన. ఇది ఏ ఒక్క ప్రాంతంలోనో కాదు, మొత్తం దేశమంతా ఇదే పరిస్థితి. దేశంలో గత అయిదేళ్ళ కాలంలో ప్రమాదాల సంఖ్యను పరిశీలిస్తే ప్రతి ఏటా సగటున సుమారుగా 5 లక్షలకు పైగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రమాదాల బారిన పడి ప్రతి ఏటా లక్షా 50 వేల మందికి పైగానే ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, మరో నాలుగున్నర లక్షల మంది దాకా గాయాల పాలై పడే బాధలు వర్ణనాతీతమని తాజా గణాంకాలు చెప్తున్నాయి. ఈ ప్రమాదాలు కూడా దాదాపు 60 శాతం పైగానే జాతీయ రహదారుల మీద, 16 శాతం దాకా రాష్ట్రాల్లో ఉన్న రోడ్ల మీదా జరుగుతున్నాయని కూడా స్పష్టం చేస్తున్నాయి. ఎన్నిరకాల నియమ నిబంధనలు పెట్టినా, ప్రమాదాల నివారణకు ఎన్నెన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నా రకరకాల కారణాల వల్ల ప్రమాదాల సంఖ్య నానాటికీ పెరుగుతున్నదే తప్ప తరగకపోవడమే బాధాకరం. దేశంలో నిత్యం రోడ్లు మృత్యుఘంటికలు మోగిస్తూనే ఉన్నాయి. అటు కేంద్రప్రభుత్వం, ఇటు ఆయా రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు కలసికట్టుగా ఈ ప్రమాదాలను నిరోధించేందుకు ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూనే ఉన్నాయి. అయినా, ఇంకా చేయాల్సింది ఎంతో ఉందని ప్రమాదాల సంఖ్య చూస్తే మనకు ఇట్టే అర్థమవుతుంది. ఇకనైనా ఈ దుస్థితి పోవాలి. ప్రమాదాలను నివారించుకునేందుకు ప్రతిఒక్కరూ ప్రతినబూనాలి. విధి వక్రించి అప్పటి కప్పుడు జరిగే ప్రమాదాలను ఎవరూ ఆపలేకపోవచ్చేమో కానీ, మానవ తప్పిదాల వల్లనే అత్యధికంగా జరిగే ప్రమాదాలను నివారించుకోవడం మన చేతుల్లోనే ఉన్న పని అనేది అందరికీ తెలిసిన విషయమే. ప్రతిఏటా జనవరిలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో రవాణాశాఖ అధికారులు, పోలీసు అధికారులు.. ఇతర శాఖల అధికారులు అందరూ కలసి రోడ్డు ప్రయాణాలు భద్రంగా ఉండేందుకు, ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పిస్తూనే ఉన్నారు. అయినా, తెల్లారేసరికి ఎక్కడో ఒకచోట మళ్ళీ ఏ ఘోరప్రమాదాన్నో వినాల్సివస్తూనే ఉంది. ఇకనైనా, తరచూ ప్రమాదాలు జరిగే చోట్లను గుర్తించి అక్కడ మళ్ళీ ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రోడ్ల మలుపుల్లో, రోడ్ల కూడళ్ళలో, వంతెనల వద్ద.. ఇలా ఎక్కడెక్కడ హెచ్చరికల బోర్డులు అవసరమో అక్కడల్లా వాటిని ఏర్పాటు చేయాలి. 'అతి వేగం అనర్థదాయకమని' ఎప్పటికప్పుడు గుర్తుచేసే విధంగా రోడ్లపై అన్నివిధాలా హెచ్చరికలు చేస్తుండాలి. అంతేకాక అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను, గుంతల మయంగా ఉన్న రోడ్లను వెంటనే బాగుచేయాలి. గ్రామాల్లో రోడ్లను మరింతగా అభివృద్ధి చేయాలి. పట్టణాలు, నగరాల్లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చక్కదిద్దుతూ, ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించేలా చూడాలి. మైనర్లు, చిన్నపిల్లలు వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వాహనాలను కన్నుమిన్ను కానకుండా కావాలనే అత్యంత వేగంగా నడిపేవారిని, మద్యం తాగి వాహనాలను నడిపేవారిని, ట్రాఫిక్ నియమాలు పాటించకుండా నిర్లక్ష్యంగా ఉండేవారిని గట్టిగా శిక్షించేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. అంతే కాదు, ముఖ్యంగా జాతీయ రహదారుల నిర్వహణలో ఎలాంటి అలక్ష్యం లేకుండా అందరూ నియమ నిబంధనలు పాటించేలా చూడాలి. సరైన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్లు పటిష్టంగా ఉండేలా చూసుకోవాలి. వాహనాల పటిష్టతను ఎప్పటికప్పుడు సరిచూసుకునేలా ఏర్పాట్లు చేయాలి. ఏదేమైనా, ప్రమాదాలు జరిగాక బాధపడడం కంటే ప్రమాదాలు జరగకుండా చూడడమే ముఖ్యం. ఈ ప్రమాదాలను ఎంతగా తగ్గించగలిగితే.. అంతగా ప్రజల ప్రాణాలను కాపాడినట్లవుతుంది. అంతేకాదు, ప్రమాదాల వల్ల కలిగే అపార నష్టాలను కూడా తగ్గించినట్లవుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పెరుగుతున్న ఈ రోడ్డు ప్రమాదాల నివారణకు చొరవ తీసుకోవాల్సి ఉంది. మేధావులు, నిపుణులతో చర్చించి ఇంకా ఎలాంటి మెరుగైన చర్యలు తీసుకోవాలో నిర్ణయించుకుని ఇప్పటికంటే ఇంకా పటిష్టవంతమైన విధానాలతో రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజలను ప్రమాదాల బారినుంచి తప్పించాల్సి ఉంది. అప్పుడే...ప్రతి ఏటా మనం జరుపుకుంటున్న రోడ్డు భద్రతా మాసోత్సవాలకు అసలైన సార్థకత!...

# రాజు, మొండివాడూ ఆయనే!

ప్రతి సందర్భానికీ తెలుగులో లక్క లాగా అతుక్కునే సామెతలు ఉన్నాయి. అన్వయించుకోవడం మాత్రం మన వంతు.

మనలో మాటగా చెప్పుకోవాలి అంటే–రాజు కంటే మొండివాడు బలవంతుడు అనే సామెత ఉంది. నిజానికి–రాజే అసలు బలవంతుడు, తన రాజ్యంలో. ఇక, ఆ రాజ్యంలో మొండివాడు కూడా ఉండి ఉంటే రాజు కంటే బలవంతుడుగా తయారయ్యే అవకాశం. మరి, రాజూ, మొండివాడు ఒక్కరే అయితే అటువంటి 'హెర్య్కులెస్'ను ఎవరు ఎదిరించగలరు?

ఈ హెర్క్యులెస్సే– ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి. 'రాజకీయం' ఎట్లా చేయాలో... ఎట్లా చేయ గూడదో ఆయనకు తెలుసు. ఎక్కడ చేయాలో... ఎక్కడ చేయగూడదో ఆయనకు తెలుసు.



ఆయన బలం–వైఎస్పీలో లేదు. 151 మంది ఎం.ఎల్.ఏలలో లేదు. మంత్రులలో లేదు. ఆయన బలం ఆయన మెదడులో ఉంది. ఆయనను అంచనా వేయడంలో చతికిల పడుతున్న ప్రతిపక్షాలు మాత్రం ఆపసోపాలు పడుతున్నాయి. ప్రతిపక్ష అనుకూల మీడియాలో జగన్ వ్యతిరేక కథనాలు పురివిప్పి నాట్యం చేస్తున్నాయి. అయినా, జగన్ అదరడం లేదు. బెదరడం లేదు. ఎందుకంటే–తనేం ఆలోచిస్తున్నాడో... తనేం చేస్తున్నాడో తనకు క్షుణ్ణంగా తెలుసు. తను ఏమిటో ఓటర్లకు తెలుసు. ఓటర్లకు ఏమి కావాలో తనకు తెలుసు.




అందుకే, తనను విమర్శించేవారిని ఆయన ప్రతివిమర్శ చేయడం లేదు. మాటకు మాట అనడం లేదు.

జగన్‌ను వ్యక్తిగతంగానూ, ప్రభుత్వ పరంగానూ చంద్రబాబు అరగంట...అరగంట విమర్శించని రోజు లేదు. కానీ, జగన్ ఆ విమర్శలను పట్టించుకోవడం లేదు. ఎందుకంటే – చంద్రబాబు రాజకీయం చివరి మజిలీకి చేరుకున్నది. జగన్ రాజకీయం ఇప్పుడే మొదలైంది. రాజకీయాల్లో చంద్రబాబు కోటా అయిపోయింది. ఇక, బీజేపీ. బీజేపీ నాయకులు ఇక్కడ రాష్ట్రంలో జగన్‌ను, వైసీపీని విమర్శిస్తుంటారు. జగన్ ఢిల్లీ వెళ్ళి, హోంమంత్రి, ప్రధానిని కలిసి వస్తుంటారు.

జగన్ అనే నేత రాజు మాత్రమే గాక మొండివాడు కూడానూ అనే విషయాన్ని ముందుగా ఆయన విమర్శకులు అర్థం చేసుకుంటే రాజకీయాలు ఎట్లా చేయాలో అర్థం అవుతుంది.

అది బీజేపీ రాష్ట్ర నేతలైనా, టీడీపీ నేతలైనా, చివరికి ఢిల్లీ సుల్తానులైనాసరే... పద్ధతిగా ఉంటే, పద్ధతి. లేకపోతే లేదు. జగన్‌ను ఏం చేయగలరు. కేసులున్నై... కేసులున్నై అంటున్నారు. రైటే. కేసులు ఉన్నయ్. ఎప్పటికి తేలతాయి?

అవి రుజువు కావాలి. రుజువు అయితే ఉరిశిక్ష వేస్తారా? వెయ్యరుగా!

వచ్చే 30 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు జగన్ కనుసన్నలలోనే నడుస్తాయి. జగనిజమే రాష్ట్ర రాజకీయాలను శాసిస్తుంది.

మనలో మాటగా చెప్పుకుంటే– తిరుపతి లోకసభ స్థానానికి ఉప ఎన్నిక ఉంది ఎదురుగా. దీనికోసం బీజేపీ చేస్తున్న హంగామా చూస్తున్నాం. పవన్ కల్యాణ్ హడావుడి చూస్తున్నాం. తెలుగుదేశం అయితే సరేసరి. జగన్‌ను శిశుపాలుడుతో చంద్రబాబు నాయుడు పోల్చుతూ, తిరుపతిలో తమదే విజయం అన్నారు.

జగన్ ఇప్పటి వరకు నోరు ఎత్తి ఒక్క ముక్క మాట్లాడలేదు.

తిరుపతిలో వైసీపీ అభ్యర్థిని ఓటర్లు ఎలా గెలిపించబోతున్నారో... విమర్శకులే చూస్తారు. రేయింబవళ్లు ఊదరగొడుతున్న బీజేపీ–తిరుపతిలో డిపాజిట్ దక్కించుకుంటే.. గెలిచినంత గొప్ప. అందుకే, బీజేపీ తెలివిడిగా వ్యవహరించడం దానికే లాభం.

**– భోగాది వేంకటరాయుడు**

# కోవిడ్ టీకాపై అపోహలు, అనుమానాలూ వద్దు...




నాకు బాగా గుర్తు.... చిన్నప్పుడు స్కూళ్ళకొచ్చి టీకాలు వేసే రోజుల్లో ఇదే విధంగా రకరకాల అపనమ్మకాలతో స్కూళ్ళ గోడలు దూకి పిల్లలు వెళ్ళిపోతుంటే పట్టుకుని టీకాలు పొడిపించే టీచర్లు, వారిపై విసుర్లుఆడే కొందరు తల్లిదండ్రులు...! మనం శాస్త్రీయంగా చాలా ఎదిగాం. మశూచి, కలరా, టైఫాయిడ్ వంటి ఎన్నో వ్యాధులను వ్యాక్సిన్ ద్వారానే జయించాం. కొన్ని వ్యాధులను మాయం చేశాం కూడా. శాస్త్రవేత్తల కృషితో వైద్య విజ్ఞానంలో చాలా అద్భుతాలు సాధించాం. ఏమైనా వివిధ దేశాల శాస్త్రవేత్తల సంయుక్త పరిశోధనలతో వ్యాక్సిన్‌లు వచ్చాయి. కొన్ని ఇంకా రానున్నాయి. ఇదే సమయంలో కొన్ని ఆధారాలు లేని అవాస్తవాలనూ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తున్నారు. కరోనా టీకా కోసం ఎంతగానో ఎదురుచూసిన మనం తీరా వచ్చాక ఇలా ఆధారాలు లేని వార్తలు నమ్మి అయోమయంలో పడకుండా మన శాస్త్రవేత్తలని నమ్ముదాం. ఈ కరోనా కష్టకాలంలో చితికిపోయిన ఎన్నో మధ్యతరగతి కుటుంబాలకు, పేదరికానికి అడుగున ఉన్నవాళ్ళకూ, కుటుంబానికి పది వేల రూపాయలు (ఒకరికి రెండు డోసులు కనీసం ఐదుమంది ఉండే కుటుంబానికి డోసుకి వెయ్యి లెక్కన 10 డోసులు) భరించగలరా అన్నదే ప్రశ్న. ఉచితం పేరుతో రాజకీయ స్వప్రయోజనాల కోసం చేసే దుబారాని తగ్గించి , కరోనా టీకా వంటివి అందరికీ ఉచితంగా వేయించడం సబబుగా ఉంటుంది. దేశం గర్వించదగ్గ స్థాయిలో వ్యాక్సిన్ ఉత్పత్తి చేయగల సామర్థ్యం మన దగ్గర వుంది. అంతే స్థాయిలో ఆ ఫలాలు దేశప్రజలందరికీ ఉచితంగా, కనీసం మధ్య తరగతి క్రిందిస్థాయి వారికి అందించేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తే బాగుంటుంది.

టీకా క్లినికల్ ట్రయల్స్‌లోనూ, ఇప్పుడూ చాలామంది రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. ఇప్పుడుకూడా వాళ్ళు ముందువరసలో నిలబడి టీకా వేయించుకుని ప్రజలకి ఆదర్శంగా నిలవాలి.

**– జీవీ నాగరాజరావు, న్యాయవాది, హైకోర్టు.**

# ప్రాచీన అధ్యయన కేంద్రాన్ని కాపాడుకుందాం

నెల్లూరులో ఉన్న ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరులో ఏర్పాటు చేసేందుకు ఎంతో కృషి జరిగింది. ఉపరాష్ట్రపతి మన వెంకయ్యనాయుడు గారి చొరవతో ఈ కేంద్రం నెల్లూరులో ఏర్పాటు కావడం ఎంతో సంతోషకరం. అయితే, ఈ కేంద్రాన్ని భారతీయ భాషల విశ్వవిద్యాలయంలో విలీనం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. అలా జరగడం బాధాకరం. ఈ అధ్యయన కేంద్రాన్ని కాపాడుకోవాలి. తద్వారా తెలుగు భాష అభివృద్ధిని, సారస్వత పరిశోధనలను పరిరక్షించుకుందాం.

**– పి.ఎల్.ఎన్. శర్మ, బాలాజీనగర్, నెల్లూరు.**



# కోవిడ్ టీకాతో.. కరోనా దూరం

## ○ వ్యాక్సినేషన్ ప్రక్రియలో జిల్లాదే అగ్రస్థానం

*ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా రాకాసిని తరిమికొట్టే కృషిలో భాగంగా జిల్లాకు కూడా టీకా రావడంతో ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. కోవిడ్-19 వైరస్‌ను నివారించి కరోనా మహమ్మారిని పూర్తిస్థాయిలో కట్టడి చేసేందుకు టీకా ప్రక్రియ ప్రారంభించడం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషి సత్ఫలితాలనిస్తోంది. జిల్లాలో ఈనెల 16న ప్రారంభమైన టీకా ప్రక్రియను జిల్లా ఉన్నతాధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రాష్ట్రంలో నెల్లూరు జిల్లాను అగ్రస్థానంలో నిలపడం విశేషం.*


కరోనా మహమ్మారిపై చేస్తున్న యుద్ధంలో భాగంగా జిల్లాలో కోవిడ్ టీకా వేసే ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. జిల్లా అధికార యంత్రాంగం తొలివిడతగా వైద్య ఆరోగ్యసిబ్బందికి, అంగన్‌వాడీలకు, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలకు టీకాలు వేయిస్తోంది. ఈనెల 19 నాటికి జిల్లాలో దాదాపు 6వేల మందికిపైగా టీకాలు వేశారు. టీకా వేసుకున్నవారికి ఇప్పటిదాకా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కనిపించలేదు. వీరంతా ఆరోగ్యంగా ఉండడంతో అధికారులు మరెంతో ఉత్సాహంతో ఈ కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తున్నారు.

### అన్ని మండలాల్లో టీకా కేంద్రాలు :

ఈనెల15న జిల్లాకు 38,500డోసుల వ్యాక్సిన్ రాగా, జిల్లాలోని 26 ఆసుపత్రుల్లో టీకా సెంటర్లు ఏర్పాటుచేసి, ప్రతి సెంటర్‌లో రోజుకు వందమందికి టీకాలు వేస్తున్నారు. 16న 1342 మందికి, 17, 1320 మందికి, 18న 1847 మందికి, 19న 2059 మందికి మొత్తంగా 6528 మందికి టీకాలు వేశారు. ఈనెల19 నుంచి జిల్లాలోని 46 మండలాల్లో మండలానికో కేంద్రం లెక్కన 46 కేంద్రాలను ఏర్పాటు చేసి 4600 మందికి టీకా మొదటి డోసు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నారు. మరో వారం రోజుల్లో తొలి విడత టీకాగా మరో 29301 మందికి టీకా వేసేందుకు సన్నాహాలు పూర్తిచేశారు. మొదటి డోస్ టీకా వేసుకున్నవారికి 28 రోజుల తర్వాత రెండవ డోస్ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. రెండవ దశలో పోలీసులకు, పారిశుద్ధ్య సిబ్బందికి, పంచాయతి సిబ్బందికి, ఫ్రంట్ లైన్‌లో విధులు నిర్వహించిన ప్రభుత్వ శాఖల సిబ్బందికి, అధికారులకు టీకా వేసేందుకు సిద్ధమవుతున్నారు. 3వ దశలో ఆరోగ్య సమస్యలున్న సాధారణ ప్రజలకు, 55 ఏళ్ళ వయసు పైబడినవారికి టీకా వేస్తారు. ఆ తర్వాత వివిధ దశల్లో ప్రజలందరకీ వ్యాక్సిన్ అందిస్తారు. ప్రతి ఒక్కరికి రెండు డోసుల టీకా తప్పనిసరి. ఏదేమైనా ఇన్నాళ్ళు కరోనాతో ప్రాణానికి ఎలాంటి ముప్పు వస్తుందోనని హడలిపోయిన జనమంతా ఇప్పుడు హాయిగా ఊపిరి పీల్చుకుంటున్నారు.

### టీకా ఓ రక్షణ కవచం - కలెక్టర్

కోవిడ్ టీకా పట్ల ఎవరూ ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, రకరకాలుగా వస్తున్న లేనిపోని ప్రచారాలు నమ్మవద్దని, కోవిడ్ బారిన పడకుండా..టీకా ఓ రక్షణ కవచమని జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు స్పష్టం చేశారు. ఇప్పటిదాకా జిల్లాలో వ్యాక్సిన్ వేసుకున్న ప్రభుత్వ సిబ్బంది అందరూ ఆరోగ్యంగా ఉన్నారని, టీకా వల్ల ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ ఉండవని పేర్కొన్నారు. కోవిడ్ టీకాపై ప్రజలకు అవగాహన కలిగించడానికి జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన యాభై రోజుల అవగాహన కార్యక్రమం ముగింపు సందర్భంగా ఈనెల 19న నెల్లూరులోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద క్యాండిల్ ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగించుకొని కోవిడ్ కట్టడికి అందరూ సహకరించాలన్నారు. జిల్లాలోని ప్రతిఒక్కరికి వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందని, తమ వంతు వచ్చేదాకా ప్రజలు సంయమనం పాటించాలని కలెక్టర్ కోరారు. ర్యాలీలో జేసీలు హరేందిరప్రసాద్, ప్రభాకర్‌రెడ్డి, మునిసిపల్ కమిషనర్ దినేష్‌కుమార్, జడ్పీ సిఇఓ సుశీల, డిఎంఅండ్‌హెచ్‌ఓ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నా దైవం, నా ధైర్యం
నా బలం, నా బలగం
నాకు అన్నీ మీరే కదా స్వామీ...

ఆతిథ్య రంగంలో నాకు ఓనమాలు నేర్పించిన 'గురువు' మీరు
సమాజంలో నాకు గుర్తింపు కల్పించిన ప్రత్యక్ష 'దైవం' మీరు
పేరుకి అల్లుడినైనా, కన్నబిడ్డలా నన్ను అక్కున చేర్చుకున్న 'తండ్రి' మీరు


మృత్యువునైనా ఎదుర్కొనే ధైర్యాన్ని నాకు ఇచ్చిన 'స్ఫూర్తి ప్రదాత' మీరు
మంచి చెడులను బోధించి నా భవితకు బాటలు వేసిన 'హితైషి' మీరు
నిత్యం నా వెంటే ఉండి నన్ను సన్మార్గాన నడిపించిన 'మార్గదర్శకులు' మీరు

నిరంతరం నాకు తోడుగా, నీడగా, అండదండగా వుంటూ
పరిపూర్ణ వ్యక్తిగా నన్ను తీర్చిదిద్దిన నా స్వామీ...

ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనిది మీ రుణం
నా మనసులో మీకెన్నటికీ లేనే లేదు మరణం.

మా పెద్దాయన
శ్రీ గ్రోసు గోపాలయ్య గారికి
శ్రీమతి శాంతమ్మ గారికి
స్మృత్యంజలి ఘటిస్తూ...
వారి పవిత్ర ఆత్మశాంతికై ప్రార్థిస్తూ...

వీరిశెట్టి హజరత్‌బాబు
అల్లుడు, శిష్యుడు, భక్తుడు



1970లో గోపాలయ్య తొలిసారిగా ప్రారంభించిన 'మురళీకృష్ణ హోటల్'


మనుమడు చైతన్యకృష్ణతో అయ్యప్ప ఇరుముడి ధరించి...



మహానాడులో వేలాదిమందికి భోజనాలు సరఫరా చేసి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి ప్రశంసలందుకుంటూ...


ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం చేతుల మీదుగా సన్మానం అందుకుంటూ...


సాంబమూర్తి గారి విగ్రహావిష్కరణ సభలో కమలహాసన్ చేతులమీదుగా సత్కారం అందుకుంటూ...

## పట్టుదలే పెట్టుబడిగా.. నిరంతర కృషితో.. నెల్లూరు రుచులకు ప్రపంచ ఖ్యాతిని తెచ్చిన..

# కృషీవలుడు.. 'మురళీకృష్ణ' గోపాలయ్య



### ఎదిగే కొద్దీ ఒదిగాడు.. విలువలతోనే మెలిగాడు.. ఆదర్శంగా నిలిచాడు

**నెల్లూరు రుచులకు ప్రపంచ ఖ్యాతిని తెచ్చి..ఆధ్యాత్మిక సేవారంగాల్లో అందరికీ దారిదీపంలా నిలిచిన 'మురళీకృష్ణ గోపాలయ్య' మృతితో నెల్లూరుసీమ శోకతప్తమైంది. తమ 'పెద్దాయన' మరణంతో సింహపురిసీమ హోటల్ రంగంలో ఒక పెద్దదిక్కును కోల్పోయినట్లయింది. అందరికీ తీపినందించిన ఆయన మరణించారనే చేదువార్త నెల్లూరీయుల మనసులను కలచివేసింది. దాదాపు 83 ఏళ్ళ పండు వృద్ధాప్యంలో అనారోగ్యం పాలై ఈనెల 14న, సంక్రాంతి పండుగ రోజున గ్రోసు గోపాలయ్య పరమపదించారు. ఆయన ఎల్లప్పుడూ అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరాధించే ఆ భగవంతునిలో ఐక్యమయ్యారు. ఆయన సతీమణి శాంతమ్మ కూడా కొద్ది నెలల క్రితమే మరణించారు. ఈనెల 15న ఆయన కుటుంబసభ్యులతో పాటు సింహపురీయులు భారమైన హృదయాలతో ఆయనకు కడసారి కన్నీటి వీడ్కోలు తెలిపారు.**

'కొబ్బరిపచ్చడి' ఎంత కమ్మగా ఉంటుందో, 'మలైకాజా' ఎంత తియ్యగా ఉంటుందో తెలుసుకోవాలంటే.. ఎవరైనా సరే నెల్లూరులోని 'మురళీకృష్ణ హోటల్'కు వెళ్ళాల్సిందే. అది ఇడ్లీ సాంబారైనా, పూరీలు..దోశెలైనా.. పెరుగన్నం-పచ్చడైనా ఏదైనా సరే..మాంచి రుచిగా-శుచిగా ఉండే పదార్థాలు దొరికేదెక్కడయ్యా.. అంటే 'మురళీకృష్ణ'లోనే అని అందరికీ తెలిసిందే. రోజువారీ మనం తినే ఆహారపదార్థాలకు ఇంతటి కమ్మదనాన్ని, నాణ్యతను తెచ్చిందెవరయ్యా.. అంటే గోపాలయ్యేనని అందరికీ తెలిసిన విషయమే. ప్రాచీనకాలంలో నలభీమపాకం ఎంతో మధురంగా ఉంటుందంటారు. గోపాలయ్య పుణ్యమా అని అలాంటి రుచి ఇప్పుడు మనందరికీ తెలుస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే.. నెల్లూరు నలభీముడు మన గోపాలయ్యేనని అనుకోవచ్చు. ఆయన చేతితో తయారైన మలైకాజా నెల్లూరును దాటి, దూరదేశాలకు సైతం విమానాల్లో వెళ్ళి ప్రపంచవ్యాప్తంగా ఎంతోమందికి ప్రీతిపాత్రమవుతున్నదంటే ఆయన కృషి ఎంత గొప్పదో ఇట్టే అర్ధమవుతుంది. నెల్లూరు వంటకాలకు ఇంతటి ప్రసిద్ధిని తెచ్చిన గోపాలయ్య సింహపురి సీమకే గర్వకారణం. ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేనిది కూడా. అయితే, నెల్లూరు రుచులకు అంతటి విశేష ఖ్యాతిని పొందడానికి, హోటళ్ళ రంగంలో నెల్లూరు పేరును అంతర్జాతీయస్థాయిలో మార్మోగించడానికి గోపాలయ్య పడిన కష్టం అంతా ఇంతా కాదు. ఆ తినుబండారాల తియ్యదనాల వెనుక ఆయన పడిన చేదు కష్టాలెన్నో ఉన్నాయి. ఆ కమ్మనైన ఆహారపదార్థాల తయారీ వెనుక ఆయన నిరంతరం పడిన శ్రమ ఎంతో ఉందంటే అతిశయోక్తేమీ కాదు.

**ఆయన పేరు 'గ్రోసు గోపాలయ్యే' అయినా.. 'మురళీకృష్ణ గోపాలయ్య'గానే ప్రసిద్ధి. తన చిన్న కొడుకు మురళీకృష్ణ పేరుతో నెల్లూరులో ఆయన పెట్టిన హోటళ్ళు రుచికి-శుచికి మారు పేరుగా మారడంతో ఆయన పేరు కూడా'మురళీకృష్ణ గోపాలయ్య' గా మారిపోయింది. తన కుటుంబంలో కొందరు ఆయన్ను ఆత్మీయంగా 'బాబయ్య' అని పిలుచుకుంటే, ఎల్లవేళలా ఆయనకు తోడునీడగా నిలిచిన ఆయన అల్లుడు హజరత్‌బాబు మాత్రం అయ్యప్పస్వామికి పరమభక్తుడైన తన మామగారిని దైవంగా భావిస్తూ 'స్వామీ' అని పిలుచుకునేవారు. తమ వద్ద పనిచేసే వారిని కూడా ఆయన కన్నబిడ్డల్లా చూసుకునేవారు. ఇలా అందరి ఆత్మీయతలను చూరగొన్న గొప్ప వ్యక్తిత్వమున్న గోపాలయ్య.**

### అన్నం పరబ్రహ్మ స్వరూపం

**'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అనే దివ్యసూక్తిని మనసావాచా నమ్మినవారు గోపాలయ్య, 'దేవుణ్ణి నమ్ముకున్నోళ్ళకి అన్నానికి కరువుండదయ్యా'..అనేవారాయన. భక్తితో పూజ చేసి, పొయ్యిలను కర్పూరగడ్డలతో వెలిగించి వంటకాలను చేయడం ప్రారంభించడం ఆయనకు నిత్యకృత్యంగా ఉండేది. ఆ భక్తే ఆయన్ను ముందుకు నడిపించింది. హోటల్‌లో పెట్టే అన్నం ఏం బాగుంటుంది..అనుకునేవాళ్ళకి.. 'హోటల్ అన్నం ఎంత బావుంటుందో' అనిపించేలా తయారుచేసి చూపించారు గోపాలయ్య. వంటకాలను గంటగంటకీ రుచిచూస్తూ ఏమాత్రం రుచి, శుచి తగ్గినా వెంటనే వాటిని పారబోయించి అప్పటికప్పుడు వేడివేడిగా కొత్త వంటకాలు చేయించి పెట్టేవారాయన. ఆయన చేతిచలువతోనే నెల్లూరులోని మురళీకృష్ణ గ్రూప్ హోటళ్ళన్నీ నేటికీ రుచి, శుచి, నాణ్యత కోల్పోకుండా అత్యంత జనాదరణ పొందుతూ అందరి ప్రశంసలందుకుంటున్నాయి.**

### గోపాలయ్య జీవిత ప్రస్థానంలో ఎన్నో ముళ్ళూ.. రాళ్ళూ...

నెల్లూరుజిల్లా గూడూరు తాలూకాలోని ఏరూరు అనే చిన్నగ్రామంలో గ్రోసు కోనయ్య, సుబ్బమ్మ దంపతులకు ఏకైక సంతానంగా 1937లో గోపాలయ్య జన్మించారు. వీరిది పేదకుటుంబం కావడంతో చిన్నతనం నుంచి గోపాలయ్యకు కష్టాలే ఎదురయ్యాయి. దానికితోడు తనకు పన్నెండేళ్ళప్పుడే తండ్రి మరణించాడు. దాంతో ఆయన జీవితం మరిన్ని ఆటుపోట్లకు గురైంది. తల్లితో సహా ముత్తుకూరులోని అమ్మమ్మ ఇంటికి వెళ్ళిపోయి అక్కడ వాళ్ళకున్న ఒక చిల్లరంగడిలో పనిచేస్తూ కొద్దికాలం గడిపాడు. ఆ తర్వాత వివాహం కావడం, తన బతుకేదో తాను బతకాలని నిర్ణయించుకుని సతీమణి శాంతమ్మ సహకారంతో సొంతంగా అంగడి పెట్టడం జరిగాయి. అయినా దురదృష్టం.. అది కూడా అప్పుల్నే మిగిలించడంతో మరింత వేదనకు గురయ్యాడు గోపాలయ్య. ఇక అక్కడ ఉండలేక.. తనకు అక్షరజ్ఞానం లేకపోయినా వ్యాపారం పట్ల మక్కువతో సతీమణితో సహా గూడూరుకు వచ్చేశాడు. సుందరమహల్ థియేటర్‌లోని కూల్‌డ్రింక్ షాపులో రోజుకు 20 రూపాయల కూలిపనికి కుదిరి, రాత్రింబవళ్ళు కష్టపడి పనిచేస్తూ అటు కుటుంబపోషణ చేస్తూ, ముత్తుకూరులో చేసిన అప్పులన్నీ తీర్చాడంటే గోపాలయ్యకున్న పట్టుదల ఎలాంటిదో అర్ధమవుతుంది. ఇలా జరుగుతున్న నేపథ్యంలో 1968లో తన బంధువైన నెల్లూరులోని మద్రాసు బస్టాండ్‌లో ఉన్న వెంకటేశ్వరభవన్ హోటల్ యజమాని మరణించడంతో ఆ హోటల్ నిర్వహణ బాధ్యతలను బంధువులంతా కలసి గోపాలయ్యకు అప్పగించడంతో గోపాలయ్య నెల్లూరుకు వచ్చేశారు. ఆ తర్వాత ఆ హోట్‌లకు రెండేళ్ళ కాలపరిమితి తీరిపోవడంతో దాన్ని గోపాలయ్యే లీజుకు తీసుకుని నడిపారు. హోటల్ రంగంలో అనుభవం సాధిస్తూ 1970 ఏప్రిల్ 2వ తేది ఉదయం 11 గంటలకు గోపాలయ్య తన చిన్నకుమారుడైన మురళీకృష్ణ పేరుతో హోటల్ ప్రారంభించి వ్యాపారాభివృద్ధికి మరింతగా కష్టపడ్డాడు. పిండి రుబ్బడం దగ్గరనుంచి సప్లై చెయ్యడం, డబ్బులు తీసుకోవడం..ఇలా అన్ని పనులూ ఎలాంటి గొప్పలకు పోకుండా ఆయనొక్కరే చేసుకునేవారు. కష్టజీవి అంటే గోపాలయ్యే అనిపించుకున్నారు. ఎంత కష్టం చేసినా ఎప్పుడూ చిరునవ్వుతోనే ఉండేవారాయన. ఆ నిరాడంబర తత్వం, కష్టించి పనిచేసే తత్వమే ఆయన్ను ఉన్నత స్థాయికి చేర్చాయి. జీవితమంటే పూలపాన్పు కాదని ముళ్ళు-రాళ్ళు కూడా ఉంటాయని, కష్టాలను చూసి జంకకుండా వాటిని జయించడమే ముఖ్యమని తాను తెలుసుకోవడమే కాకుండా కష్టాలను ఎలా జయించాలో కూడా తనవారికి నేర్పారు. తన అనుభవాలతో వ్యాపారరంగంలో

### నోరూరించే కొబ్బరి పచ్చడి.. మీగడలాంటి పెరుగన్నం.. 'మురళీకృష్ణ' ప్రత్యేకతలు

### 'శుచిగల ఆహారమే.. ఆరోగ్యం! ఆరోగ్యమే... ఆనందం!

**'ఆనందమే మహాభాగ్యం'...అన్న సూక్తిని అక్షరాలా ఆచరించి చూపిన వ్యక్తి గోపాలయ్య. అంతేకాదు, పట్టుదలే పెట్టుబడిగా..కష్టపడి పనిచేయడమే పరమావధిగా భావించి, అందరికీ మంచి భోజనం పెట్టాలనే తాపత్రయంతో నిరంతరం కష్టించిన కృషీవలుడాయన. దైవభక్తి, సమాజసేవాసక్తి ఆయనకు ప్రాణం. అందుకే అటు మాధవసేవలోను, ఇటు మానవ సేవలోనూ ఆయన తరించారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వం, వ్యాపార రంగంలో సైతం ఎవరినీ నొప్పించకుండా తనపాటికి తాను పనిచేసుకుపోయే మనస్తత్వం ఆయనవి. ఈ సద్గుణాలే ఆయన ఉన్నతికి కారణమయ్యాయి.**

**'వింటే భారతం వినాలి.. తింటే గోపాలయ్య హోటల్‌లో కొబ్బరిపచ్చడే తినాలి'.. అన్నంత రుచి, శుచి మనకు దొరికేది ఒక్క మురళీకృష్ణ హోటల్‌లోనే అన్నది అందరికీ తెలిసిన విషయమే. అటు శాఖాహారం, ఇటు మాంసాహారమే కాక, స్వీట్లకు, రకరకాల తినుబండారాలకు, నోరూరించే ఐస్‌క్రీమ్.. వగైరాలన్నిటకీ.. దేనికదే రుచి.. దేనికదే సాటి అన్నట్లుగా ఉంటాయి. అంతటి రుచి, శుచి వచ్చింది గోపాలయ్య చేతి మహిమతోనే...!**

ఎంతోమందికి జీవనోపాధి కల్పించి వారందరికీ వెలుగుబాటలు వేశారు. మురళీకృష్ణ హోటల్‌ను పెట్టినప్పటి నుంచి వ్యాపారరంగంలో అనేక విజయాలు సాధించిన గోపాలయ్య, ఆ తర్వాత కాలంలో రాష్ట్ర హోటల్ రంగంలోనే సమున్నతమైన స్థానం సంపాదించుకొని, హోటల్ రంగంలో ఎందరికో మార్గదర్శకంగా నిలవడం ఎంతో గొప్ప విశేషం.

### ఒకటిన్నర రూపాయికే భోజనం..

1977లో నెల్లూరులోని మద్రాస బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రకాశం పంతులు షాపింగ్ కాంప్లెక్స్‌లో 'మురళీకృష్ణ డీలక్స్ హోటల్' పేరుతో భోజన హోటల్‌ను ప్రారంభించారు గోపాలయ్య. అప్పట్లో ప్లేటు భోజనం ఒకటిన్నర రూపాయే. ఆ తర్వాత అక్కడే 1979లో నెల్లూరు నగరంలోనే మొట్టమొదటి సారిగా భారీస్థాయిలో ఒక స్వీట్స్ షోరూంను ప్రారంభించడంతో అది బాగా జనాదరణ పొందింది. మురళీకృష్ణ భోజనమన్నా, స్వీట్లన్నా ఎంతో రుచిగా శుచిగా ఉంటాయనే మంచి పేరొచ్చింది. దీంతో గోపాలయ్య ఇక వెనుదిరిగి చూడలేదు. వ్యాపారరంగంలో నిరంతరం తలమునకలై మరింత శ్రద్ధతో వాటిని నిర్వహించారు. 1992లో 'మురళీకృష్ణ-70 ఫ్యామిలీ రెస్టారెంట్ (నాన్ వెజిటేరియన్)ను ప్రారంభించి వ్యాపార రంగంలో మరింతగా రాణించారు. వీటికి అనుబంధంగా ఐస్‌క్రీమ్ విభాగాన్ని కూడా ఏర్పాటుచేశారు.

ఆ తర్వాత 1984లో అమెరికా, 1987లో యూరప్, జపాన్ దేశాలకు కూడా వెళ్ళి అక్కడ హోటల్ రంగం పనితీరును పరిశీలించి మెళకువలు నేర్చుకున్నారంటే హోటల్ రంగంలో ఆయనకున్న శ్రద్ధ ఎంత గొప్పదో అందరికీ అర్థమవుతుంది. 1992లో మద్రాసు బస్టాండ్ సెంటర్‌లో మురళీకృష్ణ హోటల్‌ను పునరుద్ధరించారు. 1995 ఫిబ్రవరి 17న లీలామహల్ సెంటర్‌లో మురళీకృష్ణ-70 ఏసి బోర్డింగ్ అండ్ లాడ్జింగ్ ఏర్పాటుచేసి అధునాతనమైన రీతిలో బర్త్‌డే ఫంక్షన్ హాల్, కాన్ఫరెన్స్ హాల్, రూఫ్‌గార్డెన్, వెజిటేరియన్ రెస్టారెంట్ తదితర సౌకర్యాలను కల్పించారు. మురళీకృష్ణ హోటల్స్‌కు ఊహించిన దానికంటే మంచి గుర్తింపు, ఖ్యాతి రావడంతో హోటళ్ళ ద్వారా భోజనం అందించడమే కాక, క్యాటరింగ్ రంగంలోనూ ప్రవేశించి ఔట్‌డోర్ క్యాటరింగ్‌లోనూ తమకు సాటే లేదని అనిపించుకున్నారు. 2013లో నగరంలోని మాగుంట లేఅవుట్‌లో తన పెద్దకుమారుని తనయుడు (మనుమడు) చైతన్యకృష్ణ నిర్వహణలో 'నిర్వాణ' రెస్టారెంట్ కూడా ప్రారంభమైంది. గోపాలయ్య ఇద్దరు కుమారులు సుబ్బారావు, మురళీకృష్ణలతో పాటు పెద్దల్లుడు వీరిశెట్టి హజరత్‌బాబు, మనుమడు చైతన్యకృష్ణ, హేమచంద్ తదితరులంతా 'పెద్దాయన గోపాలయ్య ఇచ్చిన సూచనలు సలహాలతో వ్యాపారరంగంలో అభివృద్ధి చెందుతూ నెల్లూరు వంటకాలకు తిరుగులేని ఖ్యాతిని తీసుకువస్తుండడం ఎంతో విశేషం. హోటళ్ళ రంగంలో గోపాలయ్య చేసిన విశేష కృషికి గుర్తింపుగా 2010లో మురళీకృష్ణ గ్రూప్ ఆఫ్ హోటల్స్‌కు రాష్ట్రస్థాయి ఎక్సెలెన్సీ అవార్డు కూడా లభించింది.

### అయ్యప్పస్వామిపై ఎనలేని భక్తి ...

వ్యాపార రంగంలో ఎప్పుడూ తలమునకలూ ఉన్నా, ఆధ్యాత్మిక సామాజిక సేవారంగాల పట్ల తనకున్న అపారమైన భక్తిశ్రద్ధలతో ఆయా రంగాలకు తనవంతు సేవలందిస్తూ గోపాలయ్య అందరి ప్రశంసలు అందుకునేవారు. ప్రత్యేకించి అయ్యప్పస్వామి అంటే ఆయనకు పరమభక్తి. ఆ భక్తితోనే ఆయన నెల్లూరు నగరంలో అయ్యప్పగుడి నిర్మాణానికి ఉత్సాహప్రోత్సాహాలనిచ్చారు. తానే దగ్గరుండి ఆలయ నిర్మాణానికి తగు సహాయ సహకారాలందించారు. 36 సార్లు శబరిమలైకి వెళ్ళి అయ్యప్ప స్వామిని దర్శించుకుని వచ్చి అయ్యప్ప భక్తులందరికీ గురుస్వామిగా గోపాలయ్య అందరి మన్ననలు పొందారు. ఆ తర్వాత రోజుల్లో నెల్లూరులోని బారకాసు శ్రీరామమందిరాన్ని మరింతగా శోభాయమానం చేసి పూర్వవైభవాన్ని సంతరించిపెట్టారు. మానవసేవే మాధవ సేవగా భావించి నగరంలోని కిసాన్‌నగర్‌లో సొంత నిధులతో మాతా అన్నపూర్ణేశ్వరి వృద్ధాశ్రమం నెలకొల్పి ఎంతోమంది వృద్ధులకు నిత్యం మంచి భోజనం పెట్టి ఆదరించారు. శ్రీశైలంలో కూడా తన ఆధ్యాత్మిక సేవలను విస్తరిస్తూ అక్కడ గాండ్ల తెలికుల అన్నదాన సత్రం ఏర్పాటుకు కూడా గోపాలయ్య తన పూర్తి సహాయ సహకారాలను అందించారు. గాండ్ల తెలికుల సంక్షేమ (మిగతా 13వ పేజీలో)


ప్రధాని మోదీ(అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి) నెల్లూరుకు వచ్చిన సందర్భంలో ఆయనను అభినందిస్తూ...


ఎన్టీఆర్ నెల్లూరుకు వచ్చిన సందర్భంగా ఆయన నుండి అభినందనలందుకుంటూ...


ప్రతిభకు గుర్తుగా ప్రముఖులచే సత్కారం అందుకుంటూ..


వేమిరెడ్డి దంపతులను అభినందిస్తూ...


నెల్లూరు, బారకాసులోని రామమందిరానికి పూర్వవైభవం తెచ్చిన సందర్భంలో అల్లుడు హజరత్‌బాబుతో..

## పోలీసు వసతి గృహ నిర్మాణ పనులకు
# శంకుస్థాపన చేసిన జిల్లా ఎస్పీ



గూడూరు ప్రభుత్వ వైద్యశాల సమీపంలోని పోలీసు స్థలాన్ని ఆసుపత్రి భవనాలకు ఇవ్వడంతో, వారికి ప్రత్యామ్నాయంగా ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ వద్ద ఉన్న ఖాళీస్థలాన్ని రెవిన్యూ శాఖ కేటాయించడం తెలిసిందే! ఈ నెల 18వ తేదీన ఆ స్థలంలో పోలీసు వసతి గృహం నిర్మాణ పనులకు జిల్లా ఎస్పీ భాస్కర్‌భూషణ్ శంకుస్థాపన చేశారు. డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, సి.ఐలు శ్రీనివాసరెడ్డి, దశరథరామారావు, నరసింహారావు, వేణుగోపాల్‌రెడ్డి, ఎస్ఐలు సైదులు, బ్రహ్మనాయుడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా కోదండరాముని తెప్పోత్సవం



సంక్రాంతి పండుగ సందర్భంగా ఏటా గూడూరు కోనేటిమిట్టలో ఉన్న కోదండ రామస్వామి ఆలయం సమీపంలోని కోనేరులో నిర్వహించే తెప్పోత్సవం ఇటీవల కనుమూరు హరిచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి, అమ్మవార్లను ముందుగా మాడవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా జరిగిన హోమంలో కనుమూరు హరిచంద్రారెడ్డి దంపతులు, వారి కుమారుడు సిద్ధార్థ, కుమార్తె ఐశ్వర్య పాల్గొన్నారు. అనంతరం దేవేరులను పూలతో అలంకరించి తెప్పోత్సవం చేపట్టారు. పట్టణ సి.ఐ జి.దశరథరామారావు పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. వైయస్సార్సీపీ నాయకులు మనపాటి రవి, కె.మునిగిరీష్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.




స్మృత్యంజలి



మా గురువు గారు
MK వ్యవస్థాపకులు
శ్రీ గ్రోసు గోపాలయ్య గారి
ఆకస్మిక మరణానికి చింతిస్తూ...
వారి పవిత్ర ఆత్మశాంతికై ప్రార్థిస్తూ...

మీ శిష్యుడు...
ఎన్.వెంకటేశ్వర్లు
(బుజ్జయ్య)
TIPTOP
MENS HAIR STYLES
మద్రాసు బస్టాండ్ దగ్గర, నెల్లూరు.


## గూడూరు డివిజన్ వార్తలు

# సమిష్టి కృషితోనే విజయం



సమిష్టి కృషితోనే ఏ రంగంలోనైనా విజయం సాధించగలమని నెల్లూరుజిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, కనుమూరు హరి చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కనుమూరు హరి చంద్రారెడ్డి పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో సంక్రాంతి సందర్భంగా హరిచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన మాస్టర్ క్రికెట్ లీగ్ పోటీలు ఈ నెల 16వ తేదీతో ముగిశాయి. ఈ పోటీల్లో డ్రాగన్స్ జట్టు విజేతగా, స్పాంటాస్ జట్టు రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో హరి చంద్రారెడ్డి మాట్లాడుతూ పదమూడేళ్లుగా తమ ట్రస్టు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీల్లో పాల్గొనే క్రీడా కారులు సంక్రాంతి పండుగను ఇళ్ళ వద్ద కాకుండా స్టేడియంలో జరుపుకుంటారని తెలిపారు. అనంతరం ముఖ్యఅతిథులుగా హాజరైన పట్టణ, రూరల్ సి.ఐలు దశరథరామారావు, శ్రీనివాసులు రెడ్డిలు మాట్లాడుతూ హరిచంద్రారెడ్డి సామాజిక సేవా కార్యక్రమా లతో పాటు జాతీయ స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తూ దేశంలో గూడూరుకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. మనపాటి రవీంద్రబాబు, కె.మునిగిరీష్, అనిల్‌కుమార్, రాం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో
# ముగ్గుల పోటీలు



శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవస్థాన కమిటీ, వైసిపి నాయ కులు కోదూరు మీరారెడ్డి ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కోదూరు కల్పలత అధ్యక్షతన ఈ నెల 17వతేదీ శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి గుడి ఆవరణంలో ముగ్గుల పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీలలో 85మంది మహిళలు పాల్గొనగా విజేతలకు గూడూరు ఎమ్మెల్యే వి.వరప్రసాద్‌రావు చేతుల మీదుగా బహుమ తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఇలా ముగ్గుల పోటీలలో పాల్గొని భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించడం చాలా గొప్ప విషయమని అభినందించారు. వైసిపి సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, సిరామిక్ యూత్, డాక్టర్ సి.రోహిణి, తలమంచి సిద్దార్డి, శ్రీకంటి రామ్మోహన్‌రావు, రాజ్యలక్ష్మి, ఆర్.వి.శ్రీధర్ పాల్గొన్నారు.

# వృద్ధులకు నూతన వస్త్రాలు



జనవిజ్ఞాన వేదిక సభ్యుడు చిన్నయ్య దాతృత్వంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 17వతేదీ ఓం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలోని వృద్ధు లకు చీరలు, పంచెలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆసిఫ్(దుబాయ్) చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొని నిరుపేద వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జె.వి.వి అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, మనోహర్, గోపి, పురుషోత్తమరావు, అశోక్, శంకర్, వెంకట్, లాయర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మకు ముత్యాల హారం



చిల్లకూరు మండలం తూర్పుకనుపూరు శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి సూళ్లూరుపేటకు చెందిన శ్రీ చైతన్య జ్యువెలరీస్ అధినేత చంద్రయ్య నాలుగు వరుసల ముత్యాలతో బంగారు ఎర్రరాయి పొదిగిన హారాన్ని కానుకగా సమర్పించుకున్నాడు. ఈ ముత్యాలహారాన్ని దేవస్థానం ఛైర్మెన్ వేమారెడ్డి మురళీమోహన్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు దువ్వూరు చంద్రారెడ్డి, కార్యనిర్వ హణాధికారి జనార్ధన్‌రెడ్డిలకు చంద్రయ్య అందజేశారు.

## ప్రజల గుండెల్లో
# ఎన్టీఆర్‌కు సుస్థిరస్థానం



సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజల గుండెల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు సుస్థిరస్థానం సంపాదించుకున్నారని మాజీఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. గమళ్లపాలెంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఈ నెల 18వ తేదీ ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. తిరుపతి పార్లమెంట్ ఎన్నికల పట్టణ పరిశీ లకుడు శ్రీనివాసులురెడ్డి, నాయకులు శీలం కిరణ్‌కుమార్, శ్రీని వాసులు, వెంకటేశ్వరరాజు, బిల్లు చెంచురామయ్య పాల్గొన్నారు.

# దుగరాజపట్నం పోర్టును నిర్మించండి



గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతిపాదించిన దుగరాజపట్నం పోర్టును నిర్మించాలని కోరుతూ ఆ పార్టీ వెంకట గిరి, సర్వేపల్లి నియోజకవర్గాల బాధ్యులు పంటా శ్రీనివాసులరెడ్డి, పూల చంద్రశేఖర్‌లు గూడూరు సబ్‌కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణకు వినతిపత్రం ఇచ్చారు. రఘురామ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఇన్సురెన్స్ సిబ్బంది ఆధ్వర్యంలో
# 'క్యాండిల్ లైటింగ్'




జీవిత బీమా జాతీయకరణ ఆర్డినెన్స్ (జనవరి 19, 1956) వచ్చి సరిగ్గా 65 ఏళ్లయిన సందర్భంగా ఈనెల 19న గూడూరు, టవర్‌క్లాక్ వద్ద ఏఐఐఇఏ పిలుపుతో ఇన్సురెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, గూడూరు శాఖ ఆధ్వర్యంలో సిబ్బంది క్యాండిల్ లైటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యజ్దాని, శివకుమార్, డివి శ్రీనివాసరావు, శ్రీధర్‌రెడ్డి, దీక్షితులు, రాజశేఖర్‌రెడ్డి, ముని గిరీష్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ జనార్ధన్ లతో పాటు ఎల్‌ఐసి అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ఎల్ఐసి ఏజెంట్లు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# మహిళా ఓటర్లదే అగ్రస్థానం

- జిల్లాలో మొత్తం ఓటర్లు 24,56,987 మంది
- తుది జాబితా విడుదల

జిల్లా ఓటర్లలో మహిళలే అగ్రగామిగా నిలిచారు. జిల్లాలో మొత్తం 24,56,987 మంది ఓటర్లుంటే, వీరిలో మహిళలు 12,53,028 కాగా, పురుషులు 12,03, 580 మంది, ఇతరులు 397 మంది ఉన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో జిల్లాలోని 10 శాసనసభ నియోజక వర్గాలకు సంబంధించి ఓటర్ల తుది జాబి తాను 'ప్రత్యేక సంక్షిప్త సవరణ-2021 ఓటర్ల జాబితా'గా జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు ఇటీవల విడుదల చేశారు. జిల్లాలోని 2915 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లను లెక్క గట్టారు. నియోజకవర్గాల వారీగా వివ రాలిలా ఉన్నాయి.

కావలి నియోజకవర్గంలో పురుషుల ఓటర్లు 1,27,557 మంది ఉంటే స్త్రీలు 1,33,428 మంది, ఇతరులు 51 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లు 2,61,036 మంది ఉన్నారు. అదేవిధంగా ఆత్మ కూరులో పురుషులు 1,06,475 మంది, మహిళా ఓటర్లు 1,08,185 మంది, ఇతరులు 11 మంది, మొత్తం 2,14,671 మంది ఓటర్లున్నారు. కోవూరులో 1,28, 947 మంది పురుషులు, 1,39,030 మంది మహిళలు, 21 మంది, మొత్తం 2,67,998 మంది ఓటర్లున్నారు. నెల్లూరు నగరంలో 1,19,026 మంది పురుషులు, 1,24,658 మంది స్త్రీలు, 80 మంది ఇతరులతో కలిపి మొత్తం 2,43,764 మంది ఓటర్లుండగా, నెల్లూరు రూరల్‌లో 1,29,741 మంది పురుషులు, 1,36, 587 మంది స్త్రీలు, 40 మంది ఇతరులు.. మొత్తం 2,66,368 మంది ఓటర్లున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 1,14,525 మంది పురుషులు, 1,19,642 మంది స్త్రీలు, 32 మంది మొత్తం 2,34,199 మంది ఓటర్లున్నారు. గూడూరులో 1,20, 739మంది పురుషులు, 1,26,689 మంది స్త్రీలు, 48మంది ఇతరులు.. మొత్తం 2,47,476 మంది ఉన్నారు. సూళ్ళూరుపేటలో 1,17,417మంది పురుషులు, 1,22,081 మంది స్త్రీలు, ఇతరులు 48.. మొత్తం 2,39,546మంది ఓటర్లున్నారు. వెంకటగిరిలో 1,21,081 మంది పురుషులు, 1,24,691 మంది స్త్రీలు, ఇతరులు 32 మంది.. మొత్తం 2,45,804 మంది ఉండగా, ఉదయగిరి నియోజకవర్గంలో 1,18,072 మంది పురుషులు, 1,18,037 మంది స్త్రీలు, ఇతరులు 16 మందితో కలిపి మొత్తం 2,36,125 మంది ఓటర్లున్నారు. జిల్లా లోని 10 నియోజకవర్గాల్లో ఒక్క ఉదయ గిరిలో మాత్రం పురుష ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్నా చాలా స్వల్పంగా కేవలం 35మంది పురుష ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. మిగిలిన 9 నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లే అధికంగా ఉండడం విశేషం.

## అంకాళమ్మ అమ్మవారికి విశిష్ట సేవలు

రాపూరు మండలం వేపినాపి గ్రామ సమీపంలోని అటవీప్రాంతంలో వెలసి ఉన్న పోతుకొండ శ్రీ అంకాళమ్మ తల్లి ఆలయంలో ఈనెల 17న ఆలయ అర్చకులు విశిష్టసేవలు నిర్వహించారు. స్థానిక ప్రముఖుడు పావకన్ను వేణు గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్చకుడు రాజ మోహన్ బృందం వేదమంత్రాలతో ఆల యంలో కుంభాభిషేకం, ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు



సంక్రాంతిని పురస్కరించుకుని నెల్లూరులోని సిఆర్‌డి డొంక వద్ద ఉన్న శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలకు నిర్వాహకులైన ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పి.టి జగన్నాధం, పద్మజ దంపతులు ఇటీవల బహు మతులందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచినవారికి బహుమతులుగా కుక్కర్‌లను అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్నవారందరికీ చీరలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు మాచవోలు గోపాలకృష్ణమూర్తి, పి.టి విష్ణుతేజ, రవికుమార్, నరసింహులు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉడతూపులకు భయపడం

**- సోమిరెడ్డిపై కాకాణి ధ్వజం**



పేదలకు ఇళ్లస్థలాలను ఇస్తుంటే అడ్డు పడే సోమిరెడ్డి ఉడతూపులకు తాను భయ పడేది లేదని, టిడిపి నాయకుల కుట్రలు తమనేమీ చేయలేవని, తమ తండ్రి రాజ కీయాల్లో తనకు పోరాటాలు నేర్పారే కానీ రాజీలు పడే తత్వాన్ని నేర్పలేదని, పేదల కోసం తానెంతటి పోరాటమైనా చేస్తానని సర్వేపల్లి శాసనసభ్యుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈనెల 17న ఆయన మనుబోలు మండలంలోని అక్కంపేట గ్రామంలోని పేదలకు ఇళ్లపట్టాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షం వారు ఎన్ని కుయు క్తులు పన్నినా అన్నిటినీ అధిగమించి ప్రభుత్వం లబ్ధిదారులకు ఇళ్ళపట్టాలను అందజేస్తుందని అన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోతే తిరిగి ప్రజాదరణ పొందడానికి ప్రజలతో కలసి పనిచేయాలే తప్ప, ప్రజలపై కక్ష గట్టడం మంచిపద్ధతి కాదన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న వారిపై బురద చల్లడం సోమిరెడ్డికి అలవాటేనని, ఇకనైనా తీరు మార్చుకోవాలని సూచించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో దాదాపు 18 వేల కుటుంబాలకు తన చేతులమీదుగా ఇళ్ళ పట్టాలివ్వడం తనకో వరమని కాకాణి సంతోషంగా చెప్పారు. రెండుసార్లు ఎమ్మె ల్యేగా అవకాశం కల్పించిన తన నియోజక వర్గ ప్రజలకు తానెంతో రుణపడి ఉన్నా నని, వారి రుణం తీర్చుకునేలా వారికి సేవచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, చిట్టమూరు అజయ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపిపి చేర్డి రామిరెడ్డి, హరగోపాల్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, తులసీరామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరాలయంలో ధ్వజస్తంభ పూజలు

పొదలకూరులోని శ్రీనివాసనగర్‌లో ఉన్న శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరాలయంలో ధ్వజస్తంభ నిర్మాణం కోసం ఈనెల 17న ప్రత్యేక పూజలు చేశారు. ధ్వజస్తంభాన్ని దాతలు తన్నీరు సుబ్రహ్మణ్యం, నాగేంద్ర కుమారి దంపతులు అందజేయగా, ఆలయ అర్చకుడు తేజస్వామి ఆధ్వర్యంలో ఎంతో భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ పూజలు జరి గాయి. ఈ కార్యక్రమంలో నిర్మాణ కమిటీ సభ్యులు వాకాటి శ్రీనివాసులురెడ్డి, మన్నెం శ్యాంప్రసాద్, చొప్పా వెంకటేశ్వర్లు, కొమ్మి వేణుగోపాల్‌నాయుడు, శ్రీనివా సులు నాయుడు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వలస కార్మికులకు సరుకులు

ముత్తుకూరు మండలంలోని కృష్ణ పట్నంలో ఈనెల 17న పలువురు వలస కార్మికులకు నిత్యావసర సరుకులు అంద జేశారు. యువజన వారోత్సవాల సంద ర్భంగా నెహ్రూ యువకేంద్రం, యువచైతన్య యూత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరి గింది. ఎంపీటీసి మాజీ సభ్యుడు ప్రసాద్ శర్మ, బిజెపి నాయకుడు శ్రీధర్, యువజన నాయకులు రాజా, మునివేలు, రాజేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోరిన వరాలిచ్చే కొండంత దేవుడు.. బుచ్చి కోదండరాముడు

**కోరిన వరాలిచ్చే కొండంత దేవుడు కొలువై ఉన్న అద్భుతమైన ఆలయం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లాలోని మండల కేంద్రమైన బుచ్చిరెడ్డిపాలెంలో ఉంది. దాదాపు రెండు శతాబ్దాలకుపైగానే ఈ ఆలయం నిత్యం భక్తుల పూజలందుకుంటోంది. అదే.. సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరాముని దేవాలయం. రామభక్తి పరాయణుడైన ఒక సాధారణ భక్తుడు నూరడుగుల ఎత్తయిన రాజగోపురంతో పాటు అద్వితీయమైన రీతిలో ఈ ఆలయం నిర్మించడం ఒక గొప్ప విశేషమైతే, భక్తులకు అష్టైశ్వర్యాలను, మోక్షప్రాప్తిని కలిగించేలా ఎక్కడా లేనివిధంగా ఇక్కడ సీతమ్మ తల్లి స్వామివారికి ఎడమ వైపున కాక, కుడివైపున ఆసీనురాలై ఉండడం మరో విశేషం.**

బుచ్చిలోని శ్రీ కోదండరామాలయం ఎంతో మహిమాన్విత మైన ఆలయంగా ప్రసిద్ధి. దాదాపు 236 సంవత్సరాల క్రితం దొడ్ల వంశీయులు ఈ ఆలయాన్ని నిర్మించారు. 1718 ప్రాం తంలో తమిళనాడులోని చెంగల్పట్టు జిల్లా రణవత్తూరు గ్రామం నుంచి బుచ్చిరెడ్డిపాళెంకు తరలివచ్చిన దొడ్ల అన్నారెడ్డి అనే సామాన్య రైతు అప్పట్లో గ్రామస్తుల అభిమానం పొంది, అప్పటి ప్రభుత్వం నుంచి కూడా ప్రశంసలందుకునేలా పనిచేస్తూ దువ్వూరు-కందుకూరు పరగణాలకు పరిపాలనాధికారిగా కూడా నియమితుడై ఈ ప్రాంతం అభివృద్ధికి ఎంతగానో కృషిచేశారు. ఆయన మనుమడైన దొడ్ల రామిరెడ్డికి శ్రీరాముడంటే ఎనలేని భక్తి. నిరంతరం రామభక్తితో తరించే రామిరెడ్డికి ఓ రోజు స్వప్నంలో కోదండరాముడు దర్శనమిచ్చి ఈ ప్రాంతంలో తనకు ఆలయం నిర్మించమని ఆదేశించాడని, దీంతో రామిరెడ్డి దాదాపు ఇరవై ఏళ్ళ పాటు శ్రమించి అత్యద్భుతమైన రీతిలో ఈ ఆలయం నిర్మించాడని ప్రతీతి. 1765లో ఆలయ నిర్మాణానికి శంకు స్థాపన చేసిన రామిరెడ్డి తమ సొంత నిధులతోనే తమ ఆరాధ్య దైవమైన కోదండరామునికి ఎంతో సుందరంగా కోవెలను నిర్మించారు. 1784 నాటికి ఆలయ నిర్మాణం పూర్తయింది. నాటి నుంచి నేటికీ తర తరాలుగా రామభక్తులైన దొడ్ల వంశీయుల ఆధ్వర్యంలోనే ఈ ఆలయం దినదిన ప్రవర్ధమానమవుతూ ప్రజలందరికీ కొంగు బంగారమై అలరారుతూ ఉంది.





**మన దేవాలయాలు (30)**

### అద్వితీయమైన రీతిలో.. నూరడుగుల రాజగోపురం :

సుమారు ఏడెకరాల విస్తీర్ణంలో, ఎంతో సువిశాలమైన ప్రాంగణంలో ఈ ఆలయాన్ని విశిష్టమైన శిల్పకళా చాతుర్యంతో నిర్మింపజేశారు. ఆలయం ఎదుట నిర్మించిన ఏడంతస్తుల మహా రాజగోపురం నూరడుగుల ఎత్తు ఉండి, గోపుర శిఖరంలో తొమ్మిది కలశాలతో కళకళలాడుతూ ఉంటుంది. రాజగోపురంపై రామాయణ, భారత, భాగవత ఘట్టాలను తలపింపజేసే శిల్పాలు భక్తులను బాగా ఆకట్టుకుంటూ ఉంటాయి. చూడచక్కని ఈ రాజగోపురంతో పాటు ఆలయ ప్రాంగణంలో 50 అడుగుల ఎత్తయిన ధ్వజస్తంభం, ఆలయ ప్రాకార మండపం, ముఖమండపాలు, అత్యద్భుతమైన శిల్పాలతో నిర్మించిన ఈ ఆలయంలో అడుగడుగున దొడ్ల వంశీయుల రామభక్తి పరాయణత మనకు కనిపిస్తూనే ఉం టుంది. ఈ మహారాజగోపురం రాష్ట్రంలోని రామాలయాల్లో రెండవ అతిపెద్ద రాజగోపురంగా ప్రసిద్ధమైంది కూడా.

### రాముని సేవకు.. 40 అడుగుల రథం :

అంతేకాదు, శ్రీ కోదండరామస్వామివారికి రథోత్సవం నిర్వ హించడానికి 40 అడుగుల ఎత్తయిన రథం, తెప్పోత్సం నిర్వ హించడానికి సుమారు రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో కోనేరు ఏర్పాటు చేయడం మరింత విశేషం. గర్భాలయంలో భక్త వరదుడు, ఆపద్బాంధవుడు, యుగయుగాలుగా సకల మానవాళికి ఆదర్శప్రాయుడు, ధర్మనిష్ఠాగరిష్ఠుడైన శ్రీ కోదండరాముడు కొలువుదీరి ఉంటాడు. స్వామివారి చెంతనే సీతా మహాదేవి, శ్రీ లక్ష్మణస్వామి విగ్రహామూర్తులు ఎంతో కళగా, నేత్రపర్వంగా ఉంటాయి. ప్రత్యేకించి ఇక్కడ సీతమ్మ అమ్మవారు స్వామివారికి ఎడమవైపున కాక, కుడివైపున ఆసీనురాలై ఉండడం వల్ల భక్తుల కోరికలన్నీ నెరవేరడమే కాక, భక్తులకు సకలైశ్వర్యాలు సిద్ధిస్తాయి కూడా. ఆలయ ప్రాంగణంలో ముకుళిత హస్తాలతో నిలచి ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయుడు, క్షేత్రపాలకుడైన శ్రీ లక్ష్మీ నరసింహుడు, శ్రీ వరదరాజస్వామి ఆలయం, శ్రీమహాలక్ష్మీదేవి సన్నిధి, గోదాదేవి, ఆండాళ్ అమ్మవారి మందిరాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటూ ఉంటాయి. శ్రీ కోదండరామునికి నిత్యపూజలతో పాటు ఏటా ఏప్రిల్‌లో వైభవంగా 9రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తజన సందోహంతో బుచ్చిరెడ్డిపాళెం భక్తుల కోలాహలంతో నిండిపోతుంటుంది.

# ఘనంగా పనబాక కుమార్తె పెళ్లి రిసెప్షన్



పనబాక కృష్ణయ్య – శ్రీమతి పనబాక లక్ష్మిల ముద్దుల కుమార్తె **రచన – భార్గవ శేఖర్**ల పెళ్లి రిసెప్షన్ జనవరి 20వ తేదీ సాయంత్రం గూడూరులో ఘనంగా జరిగింది. మాజీమంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, అమర్‌నాథ్‌రెడ్డిలతో పాటు జిల్లాకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో ఈ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్నారు. గూడూరు సమీపంలోని నేషనల్ హైవే పైన ఉన్న ఏ5 కన్వెన్షన్‌లో జరిగిన ఈ రిసెప్షన్ సందడిలో గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాలతో పాటు తిరుపతి పార్లమెంటు నియోజకవర్గంలోకి వచ్చే పలు ప్రాంతాల ప్రజలు విశేషంగా పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. త్వరలో తిరుపతి పార్లమెంటు ఉపఎన్నిక జరుగనున్న నేపథ్యంలో ఈ పెళ్లి రిసెప్షన్ రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుని పార్టీ శ్రేణులతో సందడిగా మారింది.

పాఠకులకు, ప్రకటనకర్తలకు, చందాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
సం/-

## అయోధ్య రామయ్యకి 5లక్షల విరాళం



జీవికె పవర్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్న పి.వి.ప్రసన్నరెడ్డి అయోధ్య రామమందిర నిర్మాణం కోసం తన సొంత నిధుల నుండి 5లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. జనవరి 21వ తేదీ గురువారం నెల్లూరులోని తన నివాసంలో ఆయనను కలిసిన ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్‌లకు ఈ మొత్తం చెక్కును ఆయన అందజేశారు. గీతాంజలి సినిమా సహనిర్మాత, జిల్లా యూత్‌కాంగ్రెస్ మాజీఅధ్యక్షుడు చిట్టమూరు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆంధ్రాలో హద్దుమీరుతున్న రాతలు.. నేతలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ఆ పార్టీకి వ్యతిరేకంగా ప్రతిపక్షం ఉండడం సర్వ సాధారణం. పాలకపక్షం స్పీడుకి బ్రేకులు వెయ్యాలంటే వ్యూహాత్మక మైన ఎత్తుగడలతో, నిర్మాణాత్మకమైన ఆరోపణలతో అధికార పక్షాన్ని ప్రతి పక్షాలు ఎదుర్కోవాలి. అధికార పక్షం కూడా అంతే స్థాయిలో ప్రతిపక్షాల ఆరోపణలు తిప్పి కొట్టాలి. ఒకప్పుడు పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా కూడా సమర్థవంత మైన పాత్ర పోషించేవి. ఆయా మీడియా సంస్థల యాజమాన్యాలకు వ్యక్తిగత ప్రాముఖ్యతలు ఉన్నప్పటికీ వాటికి హద్దులు గీసుకుని ప్రవర్తించేవారు. తమ కింద పనిచేసే సిబ్బందికే పూర్తి స్వేచ్ఛనిచ్చే వారు. గతంలో పరిపక్వత కలిగిన రాజకీయ ఉద్ధండులు ఇటు అధికార పక్షంలోనూ అటు ప్రతిపక్షాలలోనూ ఉండేవారు. పాత్రికేయ విలువలు కలిగిన వ్యక్తులు అన్ని మీడియా విభాగాల్లోనూ పనిచేసేవారు. ఇప్పుడు పరిస్థితులు అలా కనిపించడం లేదు. ముఖ్యంగా దినపత్రికల యాజమాన్యాలు నేరుగా వాళ్ళే రంగంలో దిగి ప్రభుత్వాలని, పాలకులని విమర్శించే స్థాయికి దిగజారిపోయారు.

## ఒక వైపు మద్ధతు పలుకుతున్నట్లు నటిస్తూనే... మరో వైపు విషం చిమ్ముతున్న ఒక పత్రిక

పాత్రికేయుడిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి అతి పెద్ద వ్యాపారవేత్తగా, అనితరసాధ్యమైన శక్తిగా ఎదిగి ప్రభుత్వాలను సైతం శాసించగలిగిన స్థాయికి తన పరపతిని పెంచుకున్న వ్యక్తి తెలుగు మీడియా దిగ్గజం ఈనాడు అధినేత రామోజీరావు. ఆయనకు కూడా వ్యక్తిగత మొహమాటాలు, కొన్ని స్వార్ధ ప్రయోజనాలు ఉన్నప్పటికీ, నేరుగా ఆయనే రంగంలో దిగి ప్రభుత్వాలపైనా, పాలకులపైన ధ్వజమెత్తిన సంఘటనలు తక్కువే. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు గమనిస్తే ఒక వైపు జగన్మోహన్‌రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్నట్లుగా కనిపిస్తూనే, మరోవైపు కులాభిమానాన్ని చాటుకుంటుంది ఆయన పత్రిక. విశాఖకు రాజధాని తరలిపోతే, అక్కడ అత్యధిక ఆస్తులున్న రామోజీ భారీగానే లాభపడతాడు. ఈ విషయంలో ఆయనకు లోలోపల సంతోషం ఉన్నా మరోవైపు కులాభిమానం అడ్డొచ్చి మూడు రాజధానుల ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నట్లుగా బిల్డప్ ఇస్తుంది ఆ పత్రిక. దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి జమానా నుండి వైయస్ కుటుంబానికి రామోజీతో వైరం కొనసాగుతూనే వుంది, అయితే 2009లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీనే ఎదిరించిన ఈ పిల్లోడితో మనకెందుకులే అన్న ధోరణి ఆయనలో కొంత కనిపిస్తుంది. జగన్ వాళ్ళ నాన్న లాగా కాదన్నది జగమెరిగిన సత్యం. ఆ భావనే రామోజీని కొంత వెనకకు లాగుతోందన్నది కాదనలేని సత్యం.

## పాత్రికేయ విలువలను మంట కలుపుతున్న మరో పత్రిక

రాష్ట్రంలో విచ్చలవిడి రాతలు రాస్తున్న మరో పత్రిక ఆంధ్రజ్యోతి. ఆ పత్రిక యజమాని రాధాకృష్ణ జర్నలిస్టు కాదు. వ్యాపారవేత్తగా ఎదిగి మూతబడ్డ ఆంధ్రజ్యోతిని తిరిగి వెలిగించి తాను ప్రకాశిస్తున్న వ్యక్తి ఆయన. ఇక్కడ ఆయనకు పాత్రికేయ విలువలతో పనిలేదు. తాను అనుకున్నది అనుకున్నట్లుగా చెప్పడానికి నేరుగా ఆయనే పలుమార్లు బరిలో దిగాడు, ఆర్‌కే 'కొత్తపలుకు' అంటూ ప్రతిసారీ పాతపాటే పాడుతున్నాడు. ఇప్పుడు తాజాగా జగన్‌రెడ్డిపై గెరిల్లా తరహా యుద్ధం చేయడం తప్ప మరో మార్గం లేదంటూ పలికి వివాదాలకెక్కాడు. ప్రభుత్వంపై వ్యతిరేకంగా వార్తలు రాయొచ్చు, ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించవచ్చు. ఆ భావ వ్యక్తీకరణ స్వాతంత్ర్యం పత్రికలకి ఉంది కానీ ఇలా గెరిల్లా యుద్ధం చేయండి అంటూ ఒక రకంగా హింసను ప్రేరేపించడం పాత్రికేయ విలువలకు విరుద్ధం. ఇలాంటి రాతలతో.... తాను అవసరమైతే అవతలవాడిని చంపడానికైనా సిద్ధమయ్యే వ్యాపారవేత్తనే కానీ జర్నలిస్టుని కాదని రాధాకృష్ణ చెప్పకనే చెప్పుకున్నాడు.

## స్థాయి మరచిపోయి మాట్లాడుతున్న నేతలు...

ప్రజలు తమకు 151 సీట్లను ఇచ్చి ఆశీర్వదించారన్న విశ్వాసంతో తానూ ప్రజలకు కష్టాలే లేకుండా చేయాలన్న తపనతో, ఎక్కడా ఏమాత్రం గర్వం లేకుండా హుందాగా తన పాలన సాగిస్తున్నాడు ముఖ్యమంత్రి జగన్. తాజాగా జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన చంద్రబాబును నవ్వులపాలు చేసిన తీరే అందుకు ఉదాహరణ. ఎక్కడా సంయమనం కోల్పోకుండా నవ్వుతూనే ఒక్కొక్కటిగా బాబు గుండీలన్నీ విప్పి బట్టలూడ తీసి బయటకు పంపించాడు జగన్. వేల కిలోమీటర్ల పాదయాత్రతో ఆయనలో వచ్చిన సమయస్ఫూర్తికి ఇదే పెద్ద నిదర్శనం. అదే సభలో ఆయన మంత్రివర్గ సహచరులు ప్రవర్తించిన తీరు చూసేవారికి అసహ్యం పుట్టించింది. ఆవేశపడుతూ అరవడం, దమ్ముంటే రాండి చూసుకుందాం అంటూ ఛాలెంజ్‌లు చేయడం, తొడలు కొట్టడం మీసాలు తిప్పడం ఇవన్నీ వీధి బాగోతాలని తలపించాయి తప్ప అసెంబ్లీ సమావేశాలలాగా అనిపించలేదు.

చంద్రబాబును ఇప్పుడు కొత్తగా ఎవరూ ఏమీ చేయనవసరంలేదు. తాత్కాలిక అసెంబ్లీ, తాత్కాలిక సచివాలయం, తాత్కాలిక ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించిన ఆయనను ప్రజలుకూడా తాత్కాలిక ముఖ్యమంత్రిగానే భావించి, శాశ్వతంగా తరిమేశారు. ఆయన మళ్ళీ అధికారంలోకి రావడం కల్ల, మంత్రి కొడాలి నాని ఆయనను ఒరే అని పిలిచి ప్రజలలో ఆయనకు సానుభూతి తేవడం తప్ప నానికి వచ్చిన లాభం ఏమీ ఉండదు. అనవసరమైన ప్రాధాన్యతనిచ్చి మరుగునపడ్డ వారిని వెలుగులోకి తేవడంతప్ప వేరే ప్రయోజనం లేదు. తాజాగా దేవినేని ఉమా విషయంలో కూడా కొడాలి సహనం కోల్పోయాడు, నీకు బడిత పూజ చేస్తా, నిన్ను కొడతా అంటూ 'కొడాలి నాని కాస్తా కొడతా నానీ'గా మారిపోయాడు. తాను ఈ రాష్ట్రానికి మంత్రి నన్న విషయం ఆయన గుర్తుపెట్టుకోవాలి. ఇటీవల మరో మంత్రి కూడా ఏం పీక్కుంటారో పీక్కోండి అంటూ మీడియానుద్దేశించి మాట్లాడాడు. పూర్వాశ్రమంలో వీళ్ళు ఎవరైనా కావొచ్చు కానీ ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి పుణ్యమా అంటూ యంయల్‌ఏలుగా గెలిచి మంత్రులు కూడా అయ్యారు. ఆ విషయం గుర్తుపెట్టుకోవాలి. ప్రజలు అన్నీ గమనిస్తారు, అధికారులు కూడా వీళ్ళ ముందు జీ హుజూర్ అంటారు.. వెనుక వాళ్ళని తిట్టుకుంటుంటారు. అధికారంలో ఉన్నప్పుడు అణిగిమణిగి ఉంటే ప్రజల మనస్సులో చిరస్థాయిగా ఉంటారు, ఇలా స్థాయి మరచి ఎగిరెగిరి పడితే శాశ్వతంగా మాజీలై పోతారు, ఇలాంటి వాళ్ళు ఎంతో మంది మాజీలుగా మారి వీళ్ళ కళ్ళముందే ప్రత్యక్ష సాక్షులుగా ఉన్నారు.

తమ సొంత పార్టీకి పనిచేసిన పత్రికలలో కూడా వీరికి వ్యతిరేకంగా చిన్న వార్త వచ్చినా వీళ్ళు ఓర్వలేకపోతున్నారు, వార్తలోని వాస్తవాన్ని గ్రహించి తమనుతాము మార్చుకునే ప్రయత్నం చేయడానికి వీరి అహం వీరికి అడ్డొస్తుంది. వీళ్ళ గురించి 98శాతం మంచిగా రాసి ఎక్కడైనా కొంచెం మందలిస్తే లేదా విమర్శిస్తే అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు, సాక్షి పత్రిక విలేకరులకు సైతం ఫోన్ చేసి నీ అంతు చూస్తాం అని బెదిరిస్తున్నారు. స్థానిక పత్రికలనైతే పత్రిక మూయించేస్తాం అంటూ వార్నింగులు ఇస్తున్నారు. భౌతిక దాడులకు కూడా సిద్ధమవుతున్నారు. ప్రకటనదారులకు ఫోన్లు చేసి శాసిస్తున్నారు. రాష్ట్రంలో పలుచోట్ల ఇదే పరిస్థితి. గతంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ లేవు, ఇలాంటి పోకడలు ఏ నాయకుడిలోనూ కనిపించేవి కావు.

అటు పత్రిక యాజమాన్యాలు ఇటు రాజకీయ నేతలూ ఇద్దరూ మారాలి, ఇలాంటి తీరు మంచిది కాదు. అధికారంతో విర్రవీగిన వారెందరో కాల గర్భంలో కలిసిపోయారు. ప్రజలిచ్చిన ఘనమైన తీర్పును సదవకాశంగా మలుచుకుని, ఎదిగే కొద్దీ ఒదగాలన్న మాటలను గుర్తుపెట్టుకుని మసలుకుంటే, ప్రజా జీవితంలో చిరస్థాయిగా ఉండిపోతారు. పత్రికలలో వచ్చే పొగడ్తలతో పాటు విమర్శలను స్వీకరించాలి. ఎక్కడైనా తప్పులుంటే సరిదిద్దుకోవాలి అంతే కానీ ఇలా స్థాయి మరచి ప్రవర్తిస్తే అది వారికే నష్టం. పత్రికల యాజమాన్యాలు కూడా తమ వ్యక్తిగత ప్రాధాన్యతలకు హద్దులు పెట్టుకోవాలి. మితిమీరిన రాతలతో మిడిసి పడితే మరుగున పడడం ఖాయం.



నివాళి
అన్నదాత.. ఎంతోమందికి స్ఫూర్తిప్రదాత
మా పెద్దాయన, MK వ్యవస్థాపకులు
శ్రీ గ్రోసు గోపాలయ్య గారి
ఆకస్మిక మరణానికి చింతిస్తూ...
వారి పవిత్ర ఆత్మశాంతికై ప్రార్థిస్తూ...
ప్రొ॥ పి.శ్రీనివాసులు
గౌరి శంకర్ ఫ్లవర్ డెకరేటర్స్
యాదవ వీధి, మూలాపేట, నెల్లూరు - 3.
ఫోన్. 0861 - 2329077, సెల్ : 98856 63529.

## ప్రజాపంపిణీ వ్యవస్థలోనే విప్లవాత్మక మార్పులకు సిఎం జగన్ శ్రీకారం

# ఇకనుంచి ఇళ్లవద్దకే రేషన్ సరుకులు

రేషన్‌కార్డుదారులందరూ ఎంతో కాలంగా ఎదురుచూసే 'ఇంటింటికీ బియ్యం' పంపిణీ కార్యక్రమం ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. చెప్పిన మాట తప్పకుండా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడమేకాక, పేదల బాధలు స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు యువనేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్. తాజాగా ప్రతి నెలా రేషన్ సరుకులు తెచ్చుకునేందుకు పేదలు పడుతున్న ఇబ్బందులను గమనించి ఇంటింటికీ వచ్చి రేషన్ నేరుగా అందించేందుకు **9,260** వాహనాలను కూడా ఈనెల **21**వతేది గురువారం ప్రారంభించి ముఖ్యమంత్రి జగన్ పేదప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారు.





- వేలాది వాహనాలను ప్రారంభించిన సిఎం
- జిల్లాలోనూ ఇళ్ళ వద్దకే బియ్యం







రేషన్ దుకాణాలకు వెళ్ళి సరుకులు తెచ్చుకోవాలంటే వాస్తవానికి ఎన్ని అవస్తలో చెప్పలేం. దుకాణాదారులు ఏం చెప్తే అది వినాలి. పెద్దా చిన్నా అని కూడా చూడకుండా వాళ్ళ కసుర్లు విసుర్లను మౌనంగానే భరించాలి. గంటల తరబడి క్యూలల్లో నిలబడాలి. ఈరోజు కాదు రేపు రమ్మంటే ఈసురోమంటూ మళ్ళీ మరో రోజు రావాలి. అన్ని అవస్తలను భరాయించి వృద్ధులు, గృహిణులు ఇళ్లల్లో పనులన్నీ పక్కనబెట్టి క్యూలల్లో నిలబడి ఉన్నా చివరికి సాంకేతిక కారణాలు సహకరిస్తే తప్ప సరుకులు చేతికందవు. ఒక వేళ సరుకులు తెచ్చుకున్నా అవి తూకం సరిగ్గా ఉన్నాయో తెలియదు. కొన్ని చోట్ల రేషన్‌బియ్యం నల్లబజారుకు తరలిపోతుండడం కూడా తెలిసిందే. ఇలా ఎంతో కాలంగా రేషన్ సరుకుల కోసం పేద ప్రజలు పడుతున్న అవస్తలకు, రేషన్ పంపిణీలో జరుగుతున్న అవకతవకలకు ఫుల్‌స్టాప్ పెడుతూ పజాపంపిణీ వ్యవస్థలోనే కనీవినీ ఎరుగని విధంగా విప్లవాత్మక మార్పులు తెస్తూ ప్రతి రేషన్‌కార్డుదారునికి వారి ఇళ్ళ ముంగిళ్ళకే వచ్చి సరుకులు అందించేలా ముఖ్యమంత్రి వైయస్ జగన్ చర్యలు తీసుకోవడం పట్ల సర్వత్రా ప్రజల నుంచి ఆనందం వ్యక్తమవుతోంది.

ఇప్పటికే అందుబాటులో ఉన్న వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేలా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంది. ఎన్నాళ్ళ నుంచో ఈ మార్పు కోసం ఎదురుచూస్తున్న ప్రజానీకానికి నేనున్నానంటూ ముందుకు వచ్చి యువనేత జగన్ ఈనెల 21వ తేదిన రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు ప్రత్యేకంగా రూపొందించిన వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 9260 మొబైల్ వాహనాలను అన్ని ప్రాంతాలకు పంపుతూ సిఎం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దాదాపు 830 కోట్ల రూపాయల అదనపు వ్యయంతో ఈ మినీ వాహన ఏర్పాట్లన్నీ సిద్ధమయ్యాయి. ఈ మొబైల్ వాహనాలను ఏర్పాటుచేయడం ద్వారా 9260 మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఇబిసి, మైనార్టీ యువకులకు నేరుగా జీవనోపాధి కలుగుతుంది కూడా. ఫిబ్రవరి 1వతేది నుంచి కార్డుదారుల గుమ్మం వద్దనే సరుకులు అందజేస్తారు. నాణ్యమైన, మెరుగైన స్వర్ణ రకం మేలైన సన్నబియ్యంతో పాటు ఇతర సరుకులు కూడా కార్డుదారులకు ఎలాంటి ప్రయాసలు లేకుండానే అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. జిల్లాల్లోనూ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో, వాలంటీర్ల ద్వారా రేషన్ సరుకులు ప్రతినెలా అందరికీ వాళ్ళ ఇళ్లవద్దకే వచ్చి అందించే బృహత్తరమైన ప్రక్రియ అమలుచేయడంలో సిఎం జగన్‌తో పాటు, ప్రభుత్వం, అధికార యంత్రాంగం, వాలంటీర్ల వ్యవస్థ అంతా తలమునకలై ఉన్నారు. గత ప్రభుత్వంలో ఎప్పుడూ ఇవ్వని మేలైన స్వర్ణ రకం బియ్యం కూడా ఇప్పుడు కార్డుదారులకు అందుతాయి. రేషన్ సరుకులు తీసుకోవడానికి, తిరిగి ఉపయోగించగలిగే సంచులు కూడా బియ్యం కార్డుదారులందరికీ ఒక మారు ఉచితంగా పంపిణీ చేసేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నారు. పర్యావరణానికి నష్టం కలిగించని విధంగా తిరిగి వాడగలిగే సంచులను ఉచితంగా అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తుండడం విశేషం.

### జిల్లాలో 524 వాహనాలు

జిల్లాలో ఫిబ్రవరి 1 నుంచి ఇంటింటికి రేషన్ సరుకులను పంపిణీ చేసేందుకు 524 మినీ వాహనాలు సిద్ధమయ్యాయి. జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు, అధికారులు ఈ వాహనాలను పరిశీలించారు. ఇప్పటికే 350 వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సైతం పూర్తయింది. మినీ వాహనాలను లబ్దిదారులకు అందించే సందర్భంలో వాహనాలకు పార్కింగ్ సమస్యలు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కూడా అధికారులకు కలెక్టర్ సూచించారు.

### 'జేసీ ఇంటర్నేషనల్'కు

## కొత్త కార్యవర్గం

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో ఇటీవల జూనియర్ చాంబర్స్ (జేసీ) ఇంటర్నేషనల్ కార్యవర్గ సమావేశం జరిగింది. జేసీ ఇంటర్నేషనల్ నెల్లూరుశాఖకు 2021 సంవత్సరానికి కొత్త కార్యవర్గాన్ని నియమించారు. అధ్యక్షుడిగా చేతిరాల హరికిషన్, కార్యదర్శిగా కిషన్, కోశాధికారిగా సందీప్‌లను నియమించి, వారిచే ప్రమాణస్వీకారం చేయించారు. జోన్ అధ్యక్షుడు హర్షవర్ధన్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. మాజీ డెప్యూటి మేయర్ ముక్కాల ద్వారకానాథ్, గోడా కిరణ్‌కుమార్, సతీష్‌కుమార్, సురేష్, మధు, తవ్వా శ్రీనివాసులు, మురళి, సత్యం, మహేష్, సాయిశరణ్ పాల్గొన్నారు.

### పేద మహిళలకు

## కుట్టుమిషన్లు

నెల్లూరు బాలాజీనగర్‌లో ఉన్న అనేక మంది పేద, మధ్యతరగతి మహిళలకు ప్యూర్ స్మైల్ చారిటీస్ వారు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈనెల 17న బాలాజీ నగర్ ఎస్‌ఐ జి.అంకమ్మ చేతుల మీదుగా ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. మానవీయ దృక్పధంతో గృహిణుల జీవనోపాధికి బాసటగా చారిటీస్ వారు చేస్తున్న సేవలను ఎస్‌ఐ ఈ సందర్భంగా అభినందించారు. చారిటీస్ ఛైర్మెన్ షేక్ పర్వీన్, గీతామయి బాలభవన్ నిర్వాహకులు తమ్మినేని పాండు, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

### పేదోళ్ళందరికీ

## పథకాలు అందాలి

**- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్**

ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని, అందుకు అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ విజయకుమార్ అన్నారు. ఈనెల 18న ఆయన నెల్లూరులోని కార్పొరేషన్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశమై కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో అమలయ్యే చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు.

### సర్వేపల్లి చారిటబుల్ ట్రస్ట్

## కవితలు, కథానికల పోటీ

రానున్న ఉగాదిని పురస్కరించుకుని స్థానిక సర్వేపల్లి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు సర్వేపల్లి రామమూర్తి ఆధ్వర్యంలో కవితలు, కథానికల పోటీ నిర్వహించనున్నారు. స్వర్గీయ దూబగుంట నారాయణ రావు-సరస్వతమ్మల స్మారకంగా వారి కుమారులు డి.రామచంద్రరావు, వెంకటేశ్వరరావుల సహకారంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, విజేతలకు బహుమతులుంటాయని, ఈ పోటీలకు రచనలు పంపేవారు మార్చి 15వ తేదీలోగా పంపాలని, వివరాలకు 9391160091, 9885792279 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని రామమూర్తి కోరారు.

### తమిళ ముఖ్యమంత్రికి తెలుగువారి కృతజ్ఞతలు



ఆల్ ఇండియా తెలుగు ఫెడరేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ సియంకె రెడ్డి ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యులు తమిళనాడు ముఖ్యమంత్రి యడప్పాడి కె.పళనిస్వామిని ఇటీవల ఆయన నివాసంలో కలిసి తమిళనాడు రాష్ట్రంలో భాషాధారిత మైనార్టీల కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వన్యప్రాణుల్ని సంరక్షించాలి

**· ఫారెస్ట్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీ**

ప్రకృతి సంపదను, వన్యప్రాణులను కాపాడుతూ అటవీ అధికారులు ఎంతో బాధ్యతగా పనిచేయాలని, ప్రభుత్వం చెప్పిన అటవీ అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని ఫారెస్ట్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీ జిఎస్ఆర్‌కెఆర్ విజయకుమార్ జిల్లా అటవీ అధికారులను ఆదేశించారు. ఈనెల 18న ఆయన నెల్లూరులోని అటవీశాఖ అతిథిగృహంలో సమావేశమై జిల్లా అటవీశాఖ స్థితిగతులను సమీక్షించారు. వేసవి వస్తోంది కనుక అడవులకు అగ్ని ముప్పు లేకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీ మొక్కల పెంపకాన్ని పెంపొందించి పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని సూచించారు. తొలుత 'నిప్పు ముప్పు నివారణ-వన్యప్రాణి సంరక్షణ' పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రేంజ్ అటవీ కన్జర్వేటర్ పిఎస్ శాస్త్రి, నెల్లూరు అటవీ టెరిటోరియల్ డివిజన్ అధికారి వైవికె షణ్ముఖకుమార్, రేంజ్ ఆఫీసర్ నాగేంద్రరావు పాల్గొన్నారు.

# అగ్రరాజ్యానికి అధ్యక్షునిగా.. జో బైడెన్

(3వ పేజీ తరువాయి)

ఎంతో నిరాడంబరంగా జరిగిన ఈ కార్యక్రమంలో సతీమణి జిల్ బైడెన్‌తో కలిసివచ్చి బైబిల్‌పై చేయి ఉంచి జో బైడెన్ ప్రమాణం చేశారు. అమెరికా తొలి మహిళా ఉపాధ్యక్షురాలిగా కమలాహారిస్ కూడా ప్రమాణస్వీకారం చేశారు. అగ్రరాజ్యమైన అమెరికాలో ఇంతటి అత్యున్నత పదవిని చేపట్టిన తొలి మహిళగా కమలాహారిస్ చరిత్ర సృష్టించడం ఒక విశేషమైతే ఆమె భారతీయ మూలాలున్న మహిళ కావడం మరో విశేషం.

## అమెరికాలో నూతనోత్సాహం :

అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య అమెరికా 46వ అధ్యక్షునిగా 78 ఏళ్ళ జో బైడెన్ ప్రమాణ స్వీకారం చేయడంతో అమెరికాలో నూతనోత్సాహం పెల్లుబుకింది. అమెరికా ప్రజల హృదయాల్లో నవోదయం వెల్లివిరిసినట్లయింది. అమెరికాలో కరోనా మహమ్మారి విశ్వరూపంతో విజృంభించి దాదాపు నాలుగు లక్షల మంది దాకా ప్రాణాలు కోల్పోవడం, ఇంకా ఇతరత్రా అనేకరకాల సంక్షోభాలు..సమస్యల వలయంలో అమెరికా సతమతమవుతున్న ప్రస్తుత తరుణంలో..కొత్త అధ్యక్షుడు బైడెన్ రాకతో..అమెరికాలో కొత్తశకం ప్రారంభమైంది. అమెరికన్ ప్రజల జీవితాల్లోనూ కొత్త అధ్యాయం మొదలైంది. ప్రమాణ స్వీకారం అనంతరం ఎంతో ఆశావహమైన రీతిలో బైడెన్ చెప్పిన మాటలు అమెరికా ప్రజలకు ఎంతో స్ఫూర్తిని, ఉత్తేజాన్ని, అత్యంత సంతోషాన్ని కలిగించాయి. భవిష్యత్ లక్ష్యాలను ప్రస్తావిస్తూ బైడెన్ జాతినుద్దేశించి చేసిన ప్రసంగం అందరిలో కొత్త స్ఫూర్తిని నింపింది. 'నాతోటి అమెరికా పౌరులారా!..దేవుడి మీద ప్రమాణం చేసి మీ ముందు వాగ్దానం చేస్తున్నా..మీకెప్పుడూ నేను సత్యమే చెబుతా' నంటూ ఆయన ప్రమాణస్వీకారం అనంతరం అమెరికన్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. 'ఈరోజు అమెరికాది. ఇది ప్రజాస్వామ్యం గెలిచిన రోజు. అధ్యక్షునిగా దేశ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తా. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తా. అమెరికాను పరిరక్షిస్తా. అధికారం కోసం కాకుండా ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ఆలోచిస్తా. ఐకమత్యమే మన బలం. అందరం ఐక్యంగా ఉందాం. అమెరికాని మళ్ళీ అగ్రగామిగా నిలుపుకుందాం'..అని ఎంతో దృఢవిశ్వాసంతో చెప్పిన కొత్త అధ్యక్షుని తొలిపలుకులు అమెరికా ప్రజల్లో సరికొత్త ఉత్సాహం నింపాయి. . "ఈరోజు మనం ఇక్కడ వేడుక నిర్వహించుకుంటున్నది ఒక వ్యక్తి విజయం సాధించినందుకు కాదు.. ప్రజాస్వామ్యం గెలుపొందినందుకు. ప్రజాస్వామ్యం గెలిచింది.. ప్రజల సంకల్పం నెరవేరింది. నాకు ఓటు వేసినవారు, వేయనివారు అనే వివక్ష చూపను. నేను అందరివాడిని. అమెరికన్ ప్రజలందరి అధ్యక్షుడిని'.. అంటూ బైడెన్ చేసిన ప్రసంగం అందరికీ ఆనందదాయకమైంది. దేశ ఉపాధ్యక్షురాలిగా కమలా హారిస్ ప్రమాణం చేయడం అమెరికాకే గర్వకారణమని బైడెన్ ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు.

## కొత్త అధ్యక్షుని కీలక నిర్ణయాలు :

అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే 17 కీలకమైన అంశాలపై కొత్త అధ్యక్షుడు బైడెన్ ఉత్తర్వులివ్వడం విశేషం. ప్రధానంగా కరోనా మహమ్మారిని కట్టడిచేసేందుకు దేశంలోని ప్రజలంతా వందరోజుల పాటు తప్పనిసరిగా మాస్కు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని ఆదేశించడం, వ్యాక్సిన్ దొరక్క ఇబ్బందులు పడుతున్న లక్షలాది మంది ప్రజలకు వెంటనే వ్యాక్సిన్ అందజేసే ప్రణాళికకు ఆమోదముద్ర వేయడం వంటి అత్యవసరమైన పనులను వెంటనే చేపట్టేలా చర్యలు ప్రారంభించడంతో ప్రజల్లో ఆనందం వెల్లువెత్తింది. బైడెన్ ఎన్నికలప్పుడు చెప్పిన విధంగా గత అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న పలు వివాదాస్పద నిర్ణయాలను వెనక్కితీసుకున్నారు. దేశ దక్షిణ సరిహద్దుల్లో మెక్సికో బోర్డర్ వద్ద నిర్మిస్తున్న గోడ నిర్మాణాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తూ బైడెన్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రీన్‌కార్డు జారీలో ఇతరదేశాలకు పరిమితిని ఎత్తేశారు. ఈ నిర్ణయంతో భారత్‌తో పాటు ఎన్నో దేశాల వారికి ఉపశమనం కలుగుతుంది. ట్రంప్ హయాంలో అమెరికా డబ్ల్యూహెచ్ఓ నుంచి వైదొలగిన విషయం తెలిసిందే. ఆ నిర్ణయాన్ని మార్చుతూ డబ్ల్యూహెచ్ఓలో అమెరికాను చేరుస్తూ బైడెన్ నిర్ణయం తీసుకున్నారు.

# సూరం శ్రీనివాసులుకు అరుదైన గౌరవం

## టిటిడి పురాణ పరిష్కరణ పరిషత్తు సభ్యత్వం



నెల్లూరుకు చెందిన శతావధాని, వ్యాస మహాభారతాన్ని వచనంలో ఆంధ్రీకరించిన ప్రముఖ కవి పండితుడు సూరం శ్రీనివాసులుకు మరో అరుదైన గౌరవం లభించింది. తిరుమల తిరుపతి దేవస్థానాల పురాణ ఇతిహాస ప్రాజెక్టు ఆధ్వర్యంలో జరుగుతున్న అష్టాదశ పురాణాల ఆంధ్రానువాదం, పరిష్కరణ పరిషత్తు సభ్యునిగా ఆయనకు చోటు దక్కింది. అష్టాదశ పురాణాల అనువాద రచనా కార్యక్రమంలో భాగంగా పూర్తయిన భాగాలను పరిష్కరించిన తర్వాత ముద్రణకు పంపాల్సి ఉంది. అందుకోసం ఇప్పటికే కొందరు పండితులు పరిష్కరణ పరిషత్తు సభ్యులుగా నియమితులై ఉన్నారు. ఈ పురాణ సంపుటాల పరిష్కరణ, ముద్రణ మరింత త్వరగా పూర్తిచేయడానికి అదనంగా మరికొందరు పండితులను నియమించేందుకు టిటిడి వారు ఆమోదించడంతో కొత్త పండితుల నియామకాల్లో భాగంగా తాజాగా ఈనెల 19న సూరం శ్రీనివాసులుకు ఈ అవకాశం రావడం ఎంతైనా విశేషం. టిటిడి పురాణ ఇతిహాస ప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆచార్య డా.యస్ దక్షిణామూర్తి శర్మ ఆమేరకు శ్రీనివాసులుకు నియామకపత్రం పంపారు. ఈ సందర్భంగా నెల్లూరుకు చెందిన పలువురు సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు సూరం శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజల కష్టాలు తీర్చే నాయకుడు జగన్మోహన్‌రెడ్డి

### - కొనియాడిన ఎమ్మెల్యే నల్లపరెడ్డి



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడని, అందుకే ప్రజల అభ్యున్నతి కోసం, పేదల కష్టాలు తీర్చడం కోసం ఎన్నో రకాల పథకాలన్నిటినీ ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రి ఇన్ని పథకాలు ప్రవేశపెట్టలేదన్నారు. ప్రజాసంక్షేమ పథకాల అమలులో సిఎం చూపుతున్న చొరవ ఎంతో అభినందనీయమన్నారు. ఈనెల 18న ఆయన కొడవలూరు, బసవాయపాళెం, నాయుడుపాళెం, కొత్తవంగల్లు, పాతవంగల్లు గ్రామాల్లో ఉన్న నిరుపేద మహిళలకు ఇళ్లపట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించిన పేదలకు ఇళ్ళ పట్టాల పథకం చరిత్రాత్మకమైనదని అన్నారు. పేదలు తమ పిల్లలను చదివించుకోలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులను గమనించి ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన 'అమ్మ ఒడి' పథకం నిరుపేదలకు ఒక వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ వీరి చలపతిరావు, వైకాపా మండల కన్వీనర్ గంథం వెంకటశేషయ్య, ఆప్కాబ్ ఛైర్మన్ అనిల్‌బాబు, విజయ డెయిరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, దొడ్లరెడ్డి నిరంజన్‌బాబురెడ్డితో పాటు పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిఎం సభలో ప్రసంగించిన మహిళకు లక్ష సాయం

'అమ్మఒడి' రెండవ విడత ప్రారంభోత్సవ కార్యక్రమం నెల్లూరులో ఇటీవల జరిగినప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో అద్భుతంగా ప్రసంగించి అందరినీ ఆకట్టుకున్న వెంకటరమణమ్మకు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి లక్ష రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించి ఆమె జీవనోపాధికి చేయూతనిచ్చారు. చిరు వ్యాపారి అయిన వెంకటరమణమ్మకు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ట్రస్టు తరపున ఆయన ఈ సహాయం ప్రకటించారు.

# కొత్త సాగుచట్టాలు రద్దు చేయాలి

### - సిపిఐ నేత రామకృష్ణ

కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త సాగుచట్టాలను వెంటనే రద్దుచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈనెల 18న ఆయన నెల్లూరులో పలు పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతూ కేంద్రం వ్యవసాయచట్టాల పేరుతో రైతులను మభ్యపెడుతోందని, ఈ చట్టాల వల్ల దేశంలోని కోట్లాదిమంది రైతుల జీవితాలు అస్తవ్యస్తంగా మారుతాయని, రైతులు ఈ చట్టాలు వద్దంటూ ఢిల్లీలో పెద్దఎత్తున నిరసనలు తెలియజేస్తున్నా కేంద్రప్రభుత్వం కనికరించకపోవడం విచారకరమని అన్నారు. ఈ కొత్త చట్టాలకు నిరసనగా ఈనెల 26న అన్ని ప్రాంతాల్లో ట్రాక్టర్లు, ఎడ్లబండ్లతో ర్యాలీ చేపట్టి రైతుల ఉద్యమానికి మద్దతు తెలుపుతామన్నారు. సిపిఐ నాయకులు ప్రభాకర్, రావుల వెంకయ్య, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, తెలుగురైతు సంఘం అధ్యక్షుడు రాధాకృష్ణమనాయుడు, నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, రైతుసంఘాల సమన్వయ కమిటీ నాయకుడు చిరసాని కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆ చట్టాలు వద్దనే వద్దు :

కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త సాగుచట్టాలను రద్దు చేయాలంటూ నెల్లూరులోని ఐద్వా ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ చేపట్టారు. ఈనెల 18న జరిగిన ఈ ఆందోళనలో ఐద్వా నాయకురాళ్ళు షేక్ షాహినాబేగం, విజయమ్మ, రమమ్మ పాల్గొని మాట్లాడుతూ ఢిల్లీలో రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.

# రహదారి భద్రత.. జీవితాలకే రక్ష

రహదారి భద్రత జీవితాలకే రక్షగా నిలుస్తుందని, ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా చూడాలని రవాణాశాఖ అధికారులు పేర్కొన్నారు. 32వ జాతీయ భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా కమిషనర్ సిహెచ్‌వికె సుబ్బారావు ఆదేశాలతో ఈనెల 19న నెల్లూరులో రవాణా అధికారుల ఆధ్వర్యంలో రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం జరిగింది. నగరంలోని కెవిఆర్ మునిసిపల్ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్లపై ప్రయాణించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు వివరిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు కె.రామచంద్రరావు, ఏ.మాధవరావు, ఎస్‌బి మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### గణతంత్ర వేడుకలు

# ఘనంగా చేయాలి

### - అధికారులను ఆదేశించిన కలెక్టర్



జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా చేయాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ సకాలంలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు.

ఈ నెల 19న నగరంలోని జడ్పీ హాల్‌లో ఆయన అధికారులతో సమావేశమై రానున్న 72వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై చర్చించారు. గ్రామ సచివాలయాలు, మండల, డివిజన్ కార్యాలయాలు, జిల్లా కేంద్రాల్లో ఉదయం 7.30 గంటలలోపు ఈ వేడుకలు నిర్వహించాలని, ప్రతిఒక్కరూ కోవిడ్ నిబంధనలు పాటిస్తూ, మాస్కులు ధరించి సామాజిక దూరం పాటించాలని స్పష్టం చేశారు. పదేళ్ళలోపు చిన్నారులు, 60 ఏళ్లకు పైబడ్డ వృద్ధులు ఈ వేడుకలకు హాజరు కాకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులు ఇచ్చేందుకు పేర్లను పంపాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కళ్లకు కట్టేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. జాతీయసమైక్యత, అక్షరాస్యత వంటి సామాజిక అంశాలపై విద్యార్థుల నృత్యప్రదర్శనలు ఉండేలా చూడాలని, 26వతేది సాయంత్రం కస్తూర్బా కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకునేవిధంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

ఈ సమావేశంలో జేసీలు హరేందిర ప్రసాద్, ఎన్.ప్రభాకర్‌రెడ్డి, కమిషనర్ దినేష్ కుమార్, జడ్పీ సిఇఓ సుశీల, డిపిఓ ధనలక్ష్మి, నెల్లూరు ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్, డిఎంఅండ్‌హెచ్ఓ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### వచ్చేనెల 1 నుంచి

# అంగన్‌వాడి కేంద్రాలు

జిల్లాలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాలు ఫిబ్రవరి 1వ తేది నుంచి పున:ప్రారంభం కావాలని రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారి జి.ఉమ చెప్పారు. ఈనెల 18న ఆమె నెల్లూరులోని ఐసిడిఎస్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతూ కోవిడ్ నిబంధనలను అనుసరించి ఈ కేంద్రాలను నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, సామాజిక దూరం పాటించాలని స్పష్టం చేశారు. జిల్లాలో తమ ప్రాజెక్టు పరిధిలో 3774 అంగన్‌వాడి కేంద్రాలున్నాయని, వాటిలో 1392 కేంద్రాలు అద్దెభవనాల్లో ఉండగా, 1023 కేంద్రాలు వివిధ శాఖల భవనాల్లో ఉన్నాయని, 1359 కేంద్రాలకు సొంత భవనాలున్నాయని చెప్పారు. అంగన్‌వాడి కేంద్రాల ప్రారంభానికి ముందే పరిసరాలను శానిటైజ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి సురేష్ తదితరులున్నారు.

# బడుగు వర్గాల ఆశాజ్యోతి.. ఎన్టీఆర్



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీరామారావు 25వ వర్ధంతి కార్యక్రమాలు ఈ నెల 18న జిల్లాలోని అనేక ప్రాంతాల్లో జరిగాయి. టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. పలుచోట్ల రక్తదానం, అన్నదానాలు చేశారు. నెల్లూరు నగరంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, నగర టిడిపి ఇన్‌చార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని కొనియాడారు. పేద ప్రజలకు ఆత్మబంధువుగా ఉంటూ ఎన్టీఆర్ ఎన్నో ప్రజాసంక్షేమ పథకాలు చేపట్టారన్నారు. అనంతరం లెజండరీ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ధర్మవరం సుబ్బారావు, జెన్ని రమణయ్య, పనబాక భూలక్ష్మి, మామిడాల మధు, ఉచ్చి భువనేశ్వరిప్రసాద్, జలదంకి సుధాకర్, సాబిర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుజాతి కీర్తిపతాక..నందమూరి - తాళ్ళపాక రమేష్‌రెడ్డి

తెలుగుజాతి కీర్తిని దశదిశలాచాటి తెలుగువారి హృదయాల్లో ఎన్టీఆర్ శాశ్వతస్థానం సంపాదించుకున్నారని అఖిలభారత ఎన్టీఆర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు తాళ్ళపాక రమేష్‌రెడ్డి కొనియాడారు. స్వర్గీయ ఎన్టీరామారావు 25వ వర్ధంతి సందర్భంగా రమేష్‌రెడ్డి, ఆయన సతీమణి అనూరాధల ఆధ్వర్యంలో ఈనెల 18న నెల్లూరులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రఖ్యాత నటునిగానే కాక, ముఖ్యమంత్రిగా కూడా రాణించి ఎన్టీఆర్ తెలుగు ప్రజలందరి అభిమానం పొందారన్నారు. తొలుత వారు నగరంలోని నర్తకి సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# యువతను బాగా ఆకట్టుకున్న 'స్నూకర్ టోర్నమెంట్'

### విజేతలను అభినందించిన విజయ డెయిరీ ఛైర్మెన్ రంగారెడ్డి




జిల్లాస్థాయిలో ఇటీవల నెల్లూరులో నిర్వహించిన స్నూకర్ టోర్నమెంట్ ఎంతో ఉత్సాహంగా జరిగిందని విజయ డెయిరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈనెల 17న ఆయన నెల్లూరులోని మద్రాస్‌బస్టాండ్ వద్దనున్న స్నూకర్ పార్లర్‌లో జిల్లా స్థాయి స్నూకర్ పోటీల విజేతలకు బహుమతులందజేశారు. ఒకప్పుడు ధనవంతుల క్రీడగా ఉన్న స్నూకర్ ఇప్పుడు యువతను బాగా ఆకట్టుకుంటోందన్నారు. నెల్లూరు ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి స్నూకర్ క్రీడాకారులకు ఆశీస్సులందజేశారని చెప్పారు. ఈ టోర్నమెంట్ నిర్వహించిన రాహిల్‌తేజ్‌ను ఆయన అభినందించారు. మొత్తం 63 మంది క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నారని, ఈ పోటీల్లో పాల్గొన్నవారందరూ విజేతలేనని అంటూ క్రీడాకారులను ఉత్తేజపరిచారు.

### విజేతలకు బహుమతులు :

ఈ టోర్నమెంట్‌లో సీనియర్స్ విభాగంలో విజేతగా నిలిచిన ఏ.కృష్ణ, రన్నర్స్‌గా సాయికృష్ణ, ఇమ్రాన్‌లు బహుమతులు అందుకున్నారు. జూనియర్స్ విభాగంలో వంశీ విజేతగా నిలవగా, రన్నర్స్‌గా ఇర్షాద్, నిషిత్ బహుమతులు గెలుచుకున్నారు. బెస్ట్ బ్రేకప్ క్రీడాకారులుగా ఖాదర్, రాజ్‌లు నిలిచారు. ఈ సందర్భంగా నెల్లూరు నుంచి అంతర్జాతీయ క్రీడాకారునిగా పేరొందిన పొందురంగయ్యను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ప్రముఖ న్యాయవాది మలిరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఫైనల్ మ్యాచ్‌కు వచ్చి క్రీడాకారులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో మనోహర్‌రెడ్డి, శ్రీనివాస్, కోటేశ్వర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు రబ్బాని, అతహర్‌బాషా రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కృషీవలుడు.. 'మురళీకృష్ణ' గోపాలయ్య

(7వ పేజీ తరువాయి)

సంఘానికి రాష్ట్ర అధ్యక్షునిగా ఉంటూ ఆ సంఘం ద్వారా ఎంతోమంది గాండ్ల తెలికులకు సహకారం అందించారు. తాను చదువుకోలేక పోయినా, ఆ లోటు ఇంకెవరికీ ఉండకూడదనే సదాశయంతో ఎందరో పేదవిద్యార్థుల చదువులకు వేలాది రూపాయలు గుప్తదానాలు చేశారు.

### ఎన్ని బాధలో.. ఎన్నెన్ని కష్టాలో :

కొందరి జీవితం వడ్డించిన విస్తరిలా ఉంటుంది. కానీ గోపాలయ్యది ఖాళీ విస్తరి. తొలినాళ్ళలో బతుకుతెరువు కోసం ఎన్ని కష్టాలో!.. చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయి బతుకు బాధల సుడిగుండమైంది. అయినా సరే..నిరాశపడలేదు. ఎంతో గుండెదిటవుతో ముందుకు సాగుతూ అన్ని కష్టాలను ఎదుర్కొన్నాడు. కన్నీళ్ళను దిగమింగుకుని.. ఆ భగవంతుడినే నమ్ముకుని పగలనక రేయనక అలుపన్నది లేకుండా నిరంతరం కష్టించి పనిచేసి జీవితంలో అనుకున్నది సాధించాడు. కష్టే ఫలీ!..అనే నానుడికి నిదర్శనంగా నిలిచి.. జీవితంలోనూ. వ్యాపారరంగంలోనూ ఎందరికో స్ఫూర్తిప్రదాత అయ్యాడు. కష్టాల్లో పుట్టి పెరిగినా తన రెక్కల కష్టంతో ఆ బాధలన్నిటినీ అధిగమించి జీవితంలో గొప్పగా రాణించాడు. ఒకప్పుడు తన విస్తరి ఖాళీగా ఉన్నా.. ఆ తర్వాత వేలాదిమంది విస్తర్లలో పరమాన్నం పెట్టే స్థాయికి ఎదిగాడు. ఎంతో మంది పేదలకు, వృద్ధులకు అన్నం పెట్టి..అన్నదాతగా అందరి మన్ననలు అందుకున్నాడు. నిరంతరం దైవభక్తితో ఉంటూ ఎన్నో దైవకార్యాలను నిర్వహించాడు. ఇలా..అన్నివిధాలుగా ఆయన తన జన్మను సార్థకం చేసుకున్నారు. 'కృషి ఉంటే మనుషులు రుషులవుతారు' అనేందుకు ఇంతకన్నా నిదర్శనం ఇంకేం కావాలీ!... గోపాలయ్య మృతికి చింతిస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతోంది 'లాయర్'.

## ప్రముఖుల నివాళి

### మృధుస్వభావి గోపాలయ్య - ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

మురళీకృష్ణ గోపాలయ్య తనకు కొన్ని దశాబ్దాలుగా పరిచయమని, తాను ఎన్నోసార్లు మురళీకృష్ణలో భోంచేశానని, మురళీకృష్ణ మిఠాయిలన్నా తనకెంతో ఇష్టమని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. గోపాలయ్య మరణవార్త తెలుసుకున్న వెంకయ్య, గోపాలయ్య కుటుంబ సభ్యులను ఫోనులో పరామర్శించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా.. నిగర్విగా ఉండడం గోపాలయ్యలోని గొప్ప గుణమని, అలాంటి వ్యక్తిని కోల్పోవడం నెల్లూరు ఆతిథ్య రంగానికి పెద్దనష్టమని వెంకయ్యనాయుడు చెప్పారు. గోపాలయ్య కుమారులు సుబ్బారావు, మురళీలతో పాటు అల్లుడు హజరత్‌బాబును కూడా ఆయన ఫోనులో పరామర్శించాడు.

### సేవాపిపాసి గోపాలయ్య - విపిఆర్

మురళీకృష్ణ గోపాలయ్యకు సేవంటే చాలా ఇష్టమని, తాను నిర్వహించే శ్రీ మాతా అన్నపూర్ణ వృద్ధాశ్రమానికి సంబంధించి ఎప్పుడూ తపన పడేవాడని, ఆయన మరణం హోటల్ రంగానికే కాక, సేవా రంగానికి కూడా తీరని లోటని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు. గోపాలయ్య కుటుంబసభ్యులకు మనోస్థైర్యాన్ని ప్రసాదించాలని విపిఆర్ పేర్కొన్నారు.

### కష్టజీవి గోపాలయ్య - కె.వి.రత్నం

'కృషితో నాస్తి దుర్భిక్షం' అన్న పదాలకు అక్షరసాక్ష్యంగా గోపాలయ్య నిలుస్తారని, నిరంతరం శ్రమించి అతిచిన్న స్థాయి నుండి అత్యున్నత స్థానానికి ఆయన ఎదిగాడని రత్నం విద్యాసంస్థల వ్యవస్థాపకులు కె.వి.రత్నం అన్నారు. గోపాలయ్య తనకు 50సంవత్సరాలుగా పరిచయమని, ఎంత ఎత్తుకు ఎదిగినా ఆయనలో కొంచెమైనా మార్పులేదని, ఎప్పుడూ కష్టాన్నే నమ్ముకునేవాడని, 80ఏళ్ళ వయస్సులో సైతం ఆయన హోటల్‌కు వచ్చి వంటకాలను రుచి చూసేవాడంటే.. తాను చేసే పని పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి, అంకితభావానికి అదే నిదర్శనమని కె.వి.రత్నం అన్నారు. గోపాలయ్య కుటుంబసభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

జిల్లాకు చెందిన పలువురు రాజకీయ నాయకులు, రాజకీయేతర ప్రముఖులు, అధికార, అనధికార ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ఇతర వివిధ రంగాలలోని ప్రముఖులు జిల్లా హోటల్స్ అసోసియేషన్ సభ్యులు, రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ సభ్యులు, జిల్లాకు చెందిన అనేకమంది కళాకారులు, పలు సేవాసంస్థలవారు గోపాలయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.


అధునాతన గృహోపకరణాలకు చిరునామా
అమ్మ ఫర్నిచర్ మాల్
మినీబైపాస్‌రోడ్, నెల్లూరు.
Latest & New Models
ప్రతి కొనుగోలు పై డిస్కాంట్ కలదు





మనసున్న మా రాజు మా పెద్దాయన
ఆకలితో వున్న వారికి అన్నం పెట్టే అన్నదాత
కష్టాలలో వున్న వారి కన్నీళ్ళు తుడిచే మహాదాత
కష్టపడి పైకొచ్చిన స్ఫూర్తిప్రదాత
మనసున్న మారాజు, మా పెద్దాయన
శ్రీ గ్రోసు గోపాలయ్య గారికి
కన్నీటి నివాళి.
ఆయన ఆత్మశాంతికై ప్రార్థిస్తూ...
- షేక్ రియాజ్‌బాషా
RIYAZ
Hyderabad Lighting House & Hirers
All varieties of Calcutta Pandals & Green Mats
C.P.R Kalyana Mandapam, Magunta Layout, Nellore - 3.
Cell: 93464 55212, 94402 76032






శ్రద్ధాంజలి
మరువలేనిది.. మరపురానిది
మీ స్నేహబంధం
గోపాలయ్య గారూ..
వయసులో చిన్నవాడినైనా, ఎంతో
గౌరవంగా, ఆప్యాయంగా
నన్ను "బలరామయ్యా" అని పిలిచే
మీ తియ్యని పిలుపు ఎప్పటికీ మరువలేను.
2 దశాబ్దాల మన అనుబంధం, స్నేహబంధం
స్మరించుకుంటూ...
మీ ఆత్మశాంతికై దైవాన్ని ప్రార్థిస్తున్నాను.
నలుబోలు బలరామయ్యనాయుడు
ప్రపంచ తెలుగు సమాఖ్య నెల్లూరు రీజనల్ ఛైర్మెన్

# త్వరలో విశాఖకు రాజధాని

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాటలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. వాస్తవానికి కరోనా రాకుండా ఉండివుంటే ఈసరికే పరిపాలనా రాజధాని విశాఖకు తరలిపోయి ఉండేది. ఇప్పుడు కరోనా తగ్గుముఖం పట్టడం, వాక్సినేషన్ జోరుగా జరుగుతుండడంతో 3 రాజధానుల ఏర్పాటు పనులకు మళ్ళీ కదలిక ఏర్పడింది.

హైకోర్టు తరలింపుకు న్యాయపరమైన అనుమతులు కావాల్సి ఉన్నందున, ఆలస్యం కానున్నప్పటికీ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ మాత్రం అతిత్వరలో తరలిపోనుందని అర్ధమై పోతోంది. విశాఖలోనే మకాంవేసి కూర్చున్న రాజ్యసభసభ్యుడు విజయసాయిరెడ్డి రాజధాని తరలింపుకు కావాల్సిన మౌలిక వసతులు, ముఖ్యమంత్రి అధికార నివాసం, క్యాంపు కార్యాలయం తదితర విషయాలను పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి బాబాయ్ టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి కూడా రాజధాని తరలింపు వ్యవహారాలను సమీక్షిస్తున్నారని కూడా వార్తలొస్తున్నాయి. ఒకవైపు 3 రాజధానులకి వ్యతిరేకంగా ఉద్యమాలు, కోర్టు కేసులు నడుస్తున్నప్పటికి జగన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం తమపని తాము చేసుకుపోతోంది.











## ఉత్తరక్రియలు

మా పెద్ద దిక్కు, మా ఇంటి దైవం, మాకు మార్గదర్శకులు
దైవ చింతనాతత్పరులు, సేవాపరాయణులు

### శ్రీ గ్రోసు గోపాలయ్య గారు

(మురళీకృష్ణ70 గ్రూప్ ఆఫ్ హోటల్స్ వ్యవస్థాపకులు)
పరిపూర్ణ జీవితం గడిపి
తేది. 14.1.2021 గురువారం
(సంక్రాంతి పర్వదినం) నాడు స్వర్గస్తులైనారు.

వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్ధిస్తూ...

కుమారులు - కోడళ్ళు
గ్రోసు సుబ్బారావు - సత్యలక్ష్మి
గ్రోసు మురళీకృష్ణ - సరిత
కుమార్తెలు - అల్లుళ్ళు
వి.యమున - వీరిశెట్టి హజరత్‌బాబు
జి.రేవతి - బి.జి.వీరభద్రప్ప
మనుమలు, మనుమరాళ్ళు
జి.చైతన్యకృష్ణ, జి.షాలిణి, జి.జైకృష్ణ, జి.తరుణ్‌కృష్ణ,
వి.భవాని దుర్గ, డి.భానుప్రకాష్, వి.హేమచందు,
ఈక, బి.వి.నీలాంజలి, బి.వి.శంకర్‌రామ్
మునిమనుమళ్ళు, మనుమరాళ్ళు
బి.భువన, బి.భరత్, వి.లేఖ

జననం : 1937 మరణం : 2021

శ్రీ గ్రోసు గోపాలయ్య గారు
MK 70 GROUP వ్యవస్థాపకులు

**పెద్దకర్మ :** తేది. 28.01.2021 గురువారం నాడు
నెల్లూరు, మాగుంట లే అవుట్, కింగ్స్‌కోర్టులోని వారి
పెద్దకుమారుడు గ్రోసు సుబ్బారావు స్వగృహము నందు జరుగును.
కావున తెలియజేయడమైనది.

Edited, Published, Printed & Owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Magunta Layout, NELLORE-3. Cell: 9866314741. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Managing Editor : T.BHARATHI REDDY, Sub-Editor : MADDURU SRINIVASULU. e-mail: lawyerpatrika@gmail.com